




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 9 నవంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 18

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, కార్తీక మాసం అష్టమి రా.6.25, శ్రవణం ఉ.8.42 వర్జ్యం ఉ.12.33 నుంచి 2.05 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.37 వరకు

## 370 రద్దు కుదరదు




- కాంగ్రెస్ పార్టీ కులాల మధ్య చిచ్చు పెడుతోంది
- డ్రైవర్ సీటు కోసం అగాడీలో కొట్లాటలు
- బ్రేకులు, చక్రాలులేని మహా వికాస్ అగాడీ.
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

తానుండగా జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ కుదరదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధూలేలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రైవర్ సీటు కోసం మహా వికాస్ అగాడీ నేతలు పోట్లాడుకుంటున్నారని ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రతిపక్ష కూటమిలో ముఖ్యమంత్రి ఎవరు అవుతారనే విషయంపై అంతర్గత పోరు జరుగుతోందని విమర్శించారు.

6 లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 55 పాయింట్ల నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్
- రియాల్టీ, ఇంధనం, మీడియా రంగాల్లో అమ్మకాల జోరు
- టాప్ లూజర్స్ లో రిలయన్స్, ఐసీఐసీఐ బ్యాంకు

## భారత్‌పై పుతిన్ ప్రశంసలు



6 లో

- భారత్- రష్యా మధ్య సంబంధాలు అన్నివిధాల అభివృద్ధి చెందుతున్నాయి
- ఏడాదికి ఇరుదేశాల మధ్య వాణిజ్యం 60 బిలియన్ డాలర్లు గా ఉంది రష్యా అధ్యక్షుడు పుతిన్

## జస్టిస్ చంద్రచూడ్‌కు సుప్రీం ధర్మాసనం వీడ్కోలు



6 లో

- 10న పదవీ విరమణ చేయనున్నజస్టిస్ చంద్రచూడ్
- శని, ఆదివారాల్లో సెలవు కావడంతో శుక్రవారమే చివరి పనిదినం
- కొత్త చీఫ్ జస్టిస్‌గా 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం

## అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం




వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హిమాచల్ రాజకీయాల్లో సమోసా చిచ్చు



6 లో

- స్పందించిన సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు
- రాష్ట్రాన్ని కుదిపేస్తున్న అక్టోబర్ 21నాటి ఘటన
- సీఐడీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం
- సీఎం కోసం ప్రముఖ హోటల్ నుంచి తెప్పించిన సమోసాలు మాయం
- విచారణకు ఆదేశించినట్లు మీడియా కథనాలు

## అణు బాంబు కన్నా ప్రమాదకరంగా మూసీ

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన
- సంగెం వద్ద పాదయాత్ర ఆరంభించిన సిఎం
- అద్దంలా కనిపించాల్సిన మూసీని కాసారంలా మార్చేసారు
- ప్రక్షాళనను అడ్డుకునే ప్రతి ఒక్కరూ తెలంగాణ ద్రోహులే
- మూసి ప్రక్షాళన పై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి



2 లో


## ఊపిరి ఉన్నంత వరకు రాజకీయాల్లోనే



6 లో

- నా వయసు ఇప్పుడు 92
- ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకూ పోరాడతా
- నిఖిల్ కుమారస్వామి గెలిచిన తర్వాత ఇంట్లో నిద్రపోతా అనుకోవద్దు
- గచన్నపట్న అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో మాజీ ప్రధాని దేవెగౌడ

## అంతా ఇంతే!



అలా అని పాదయాత్ర కోసం గ్యారంటీ ఇవ్వలేదు కదా!

## నా అరెస్ట్ నీకు బర్త్‌డే గిఫ్ట్

- రేవంత్‌కు కేటీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు
- ఏసీబీ లాంటి ప్రభుత్వ ఏజెన్సీలను ఎప్పుడు పంపిన స్వాగతమంటూ ట్వీట్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నేను హైదరాబాద్‌లో ఉన్నాను. మీ ఏసీబీ అధికారులు ఎప్పుడైనా రావచ్చు. వారికి నా స్వాగతం. వారితో మీ పుట్టినరోజు కేక్ కట్ చేయిస్తా. టీ, బిస్కెట్లు కూడా ఇస్తాను అని ట్విటర్ వేదికగా శుభాకాంక్షలు తెలుపుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. ఇకపోతే అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారని పలు మీడియా కథనాలు వచ్చాయి



2 లో

## మిగిలిన రైతులకూ రుణమాఫీ

- ఇప్పటికే రుణమాఫీకి రూ. 18 వేల కోట్లు విడుదల
- డిసెంబర్‌లో మిగిలిన రూ. 13 వేల కోట్ల విడుదలచేస్తాం
- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన



2 లో

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ.. ఆ మేరకు చర్యలు చేపట్టింది. తెలంగాణలో రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు అవుతుందని తెలిపింది


## టెట్ అభ్యర్థుల అప్లికేషన్ ఫీజు తగ్గింపు



2 లో

తెలంగాణలో టెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకునేవారికి గుడ్‌న్యూస్. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పరీక్ష ఫీజును రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది. గతంలో టెట్ పేపర్-1 లేదా పేపర్-2 పరీక్ష రాసేందుకు రూ.1000గా ఉన్న ఫీజును 750 రూపాయలకు తగ్గించింది. రెండు పేపర్లు (పేపర్ 1, పేపర్ 2) రాసేందుకు గతంలో రూ. 2 వేలు ఫీజు ఉండగా.. దానిని రూ.1000 తగ్గించింది. అలాగే ఈ ఏడాది మే నెలలో టెట్ పరీక్ష రాసిన అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఇచ్చింది.

## కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్ కేసు ఏమైంది



7 లో

- తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆరే
- బండి సెన్సేషనల్ కామెంట్స్

కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ఈ కామెంట్స్ చర్చకు దారితీశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు.

# టెట్ అభ్యర్థుల అప్లికేషన్ ఫీజు తగ్గింపు

హైదరాబాద్ : తెలంగాణలో టెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకునేవారికి గుడ్న్యూస్. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పరీక్ష ఫీజును రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది. గతంలో టెట్ పేపర్-1 లేదా పేపర్-2 పరీక్ష రాసేందుకు రూ.1000గా ఉన్న ఫీజును 750 రూపాయలకు తగ్గించింది. రెండు పేపర్లు (పేపర్ 1, పేపర్ 2) రాసేందుకు గతంలో రూ. 2 వేలు ఫీజు ఉండగా.. దానిని రూ.1000 తగ్గించింది. అలాగే ఈ ఏడాది మే నెలలో టెట్ పరీక్ష రాసిన అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఇచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలతో కూడిన సమగ్ర బులిటెన్ను తెలంగాణ పాఠశాల విద్యా శాఖ వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. తెలంగాణ పాఠశాల విద్యా శాఖ టీచర్స్ ఇటీవల టెట్ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. నవంబర్ 5వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టుగా తెలిపింది. అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. అయితే సాంకేతిక కారణాల వల్ల నవంబర్ 5వ తేదీ నుంచి టెట్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాలేదు. అయితే గురువారం రాత్రి 11 గంటల నుంచి టెట్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అయితే నవంబర్ 7వ తేదీ నుంచి నవంబర్ 20వ తేదీ వరకు అభ్యర్థులు టెట్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. టెట్ పరీక్షను జనవరి 1 నుంచి 20 వరకు నిర్వహించనున్నట్టుగా పేర్కొంది. కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ (సీబీటీ) మోడ్లో జరిగే ఈ పరీక్షను ఉదయం, మధ్యాహ్నం సెషన్లో నిర్వహించనున్నట్టుగా తెలిపింది. ఉదయం సెషన్ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 2.00 గంటల నుంచి 4.30 గంటల వరకు కొనసాగనుంది. ఇక, టెట్లో ఒక్కసారి అర్హత సాధిస్తే జీవితాంతం చెల్లుబాటు అవుతుందనే సంగతి తెలిసిందే. 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ పరీక్షను నిర్వహించిన పాఠశాల విద్యాశాఖ.. నియామక ప్రక్రియను కూడా పూర్తి చేసింది. అయితే త్వరలోనే మరో 6 వేల టీచర్ పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం టెట్ నోటిఫికేషన్ జారీ చేయగా.. ఆ పరీక్ష పూర్తైన తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశాలు ఉన్నాయనే మాట వినిపిస్తుంది.




## అణుబాంబు కన్నా ప్రమాదకరంగా మూసీ

### ప్రక్షాళనను అడ్డుకునే ప్రతి ఒక్కరూ తెలంగాణ ద్రోహులే

● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన ● సంగెం వద్ద పాదయాత్ర ఆరంభించిన సీఎం ● అద్దంలా కనిపించాల్సిన మూసీని కాసారంలా మార్చేసారు ● జనవరిలో వాడపల్లి నుండి మరోమారు మూసి పాదయాత్ర చేస్తా ● మూసి ప్రక్షాళనపై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో: సంగెం శివయ్య సంకల్పంతో మూసీ నదిని ప్రక్షాళన చేసి పునరుజ్జీవింపచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్కరోజు యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా తన జన్మదినమైన గురువారం ఆయన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానంతరం వలిగొండ మండలం, సంగెం వద్ద మూసి నది ఒడ్డున ఉన్న భీమలింగం శివయ్యకు పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం అక్కడే కులవృాఎత్తులు, రైతులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో మూసిలో రూపాయి నాణెం వేస్తే అద్దంలా కనిపించేదని, అలాంటిది ఇప్పుడు కాలుష్యం పెరిగిపోయి విషయంగా మారిందని, అన్ని వృాఎత్తుల వారు, రైతులు ఎంతో బాధలను అనుభవిస్తున్నారని, మహిళలు గర్భం దాల్చే పరిస్థితి లేదని, ఒకవేళ గర్భం దాల్చిన అంగవైకల్యంతో పిల్లలు జన్మిస్తున్నారని, జపాన్ దేశంలోని హీరోసీమా నాగసాకి పై వేసిన అణు బాంబు కన్నా అత్యంత ప్రమాదకరంగా మూసీ నది తయారైందని అన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ అతిపెద్ద విస్ఫోటనాన్ని మూసి రూపంలో ఎదుర్కోబోతున్నామని తెలిపారు. మూసీ నది కాలుష్యం వల్ల ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో పంటలు పండే పరిస్థితి లేదని, రైతులకు సాగునీరు, తాగునీరు లేదని, ఒకప్పుడు పాడిపంటలతో కళ కళలాడిన మూసీ ప్రాంతం ఇప్పుడు మురికి కూపంగా మారిందని, ఒకప్పుడు వ్యవసాయం పైన ఆధారపడిన ఈ ప్రాంతం ఇప్పుడు పంటలు పండక, చేతివృాఎత్తులు నడవక, ప్రజలు వలస వెళ్లే పరిస్థితిలు ఏర్పడ్డాయని అన్నారు. అలాంటి ఈ పరిస్థితిని ప్రజలు ఎదుర్కోకుండా మూసీ నదిని ప్రక్షాళన చేయాలని సంకల్పించి తన జన్మదినం రోజు నుండి పాదయాత్ర ప్రారంభించానని తెలిపారు. అందుకే ముందుగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పూజలు నిర్వహించి సంగెం వద్ద భీమలింగేశ్వరున్ని దర్శించుకుని పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. ఇది ట్రయల్ మాత్రమేనని, జనవరిలో వాడపల్లి నుండి మూసి పాదయాత్రను ప్రారంభిస్తామని, గోదావరిని మూసి తో కలిపి, మూసి, ఈసా నదులను కృా ఎష్ణాలో అనుసంధానించే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలిపారు. నవంబర్ 28 తన జన్మదినం కాదని, జన్మ ధన్యమైన రోజు అని చెప్పారు. మూసి ప్రక్షాళనకు ఎవరు అడ్డుపడినా బుల్డోజర్లతో తొక్కిస్తామన్నారు. రెండు కోట్ల రూపాయల వ్యయంతో భీమ లింగం శివయ్య దర్శనానికి అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. 30 రోజుల్లో మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు డిజైన్లను పూర్తి చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, భువనగిరి శాసనసభ్యులు కుంభం పాటిఅనిల్ కుమార్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య తదితరులు మాట్లాడారు. అంతకుముందు సంగెం గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ మాట్లాడుతూ మూసి కాలుష్యం వల్ల మట్టితో కుండలు తయారు కావటం లేదని, మూసి వల్ల వాసనవస్తున్నదని, తాము తయారుచేసిన కుంలు ఇచ్చుకుపోతున్నాయని, అందువల్ల మూసినిప్రక్షాళన చేయాలని కోరారు. మరో గ్రామస్తుడు నాగరాజు మాట్లాడుతూ మూసి కాలుష్యం వల్ల తాటి చెట్ల నుండి వస్తున్న కల్లును కూడా ఎవరు సేవించడం లేదని, రైతులు పంటలుపండించే పరిస్థితి లేదని, ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో శివునికి మూసీ నదిద్వారా అభిషేకం జరిగేదని, ఇప్పుడు మురుగునీటి వల్ల అది సాధ్యం కావడంలేదని, అందువలన తిరిగి మూసి నీటితో శివాభిషేకం చేసేలా మూసీ ని ప్రక్షాళనచేయాలని కోరారు. సురకంటి రాజేందర్ మూసి ప్రక్షాళన పై రాసిన పుస్తకాన్నిముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అంతేకాక నగరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మూసీ ప్రక్షాళన పై రూపొందించిన పాటను విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భీమలింగం శివయ్యకు పూజలు నిర్వహించిన అనంతరంఅక్కడి నుండి సుమారు నాలుగు కిలోమీటర్లు పాదయాత్ర చేసి రైతులు, కుల వృత్తుల ప్రజలతో మాట్లాడారు.


## ఇక యాదగిరిగుట్ట



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యాదాద్రి పేరును యాదగిరిగుట్ట గా మారుస్తూ సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ జన్మదినోత్సవ సందర్భంగా శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట ఆలయ అధికారులతో ముగిసిన సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో యాదగిరిగుట్ట ఆలయానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తూ అధికారిక రికార్డుల్లోనూ ఆ పేరు వ్యహరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ఈ దేవస్థానాన్ని యాదాద్రికి బదులుగా భక్తులు పిలుచుకునే విధంగానే అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగానే వ్యవహారికంలోకి తీసుకురావాలి. గోశాల నిర్వహణకు ఒక ప్రత్యేక విధానం తీసుకురావాలి. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలి. గతంలో ఉన్నట్టుగానే భక్తులు కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలి. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలి. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి కావాలి. ఆలయ అభివృాఎద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయడానికి వీలుగా నిధుల మంజూరు. వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలు తయారు చేయాలి. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలి. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ , ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేలో ఇండియాలో సెపక్ తక్ర క్రీడ

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పెరిక సురేష్ వినతి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సెపక్ తక్ర క్రీడను కేలో ఇండియాలో చేర్చి గ్రామీణ స్థాయి యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు కృషి చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పెరిక సురేష్ అన్నారు. శుక్రవారం ఈ మేరకు పెరిక సురేష్ కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ప్రధాని నరేంద్రమోడీ ఏర్పాటు చేసిన కేలో ఇండియా దేశంలో ఎంతో మందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దుతోందని చెప్పారు. సెపక్ తక్రాను కేలో ఇండియాలో చేర్చడంతో పాటు రాష్ట్రంలో కేలో ఇండియా స్టేట్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్(కేఐఎస్సీఈ), కేలో ఇండియా అక్రిడేటెడ్ అకాడమిలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఫలితంగా తెలంగాణలో సెపక్తకా క్రీడాభివృద్ధికి తోహదపడుతుందని కిష్రనెడ్డిని అభ్యర్థించారు. మాజీ మంత్రి ముఖేష్గౌడ్ తరువాత ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన నూతన అధ్యక్షుడు పెరిక సురేష్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్రాజ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ● చింతకాని మండలంలో సి.ఆర్.ఆర్. నిధులు 22 కోట్ల 10 లక్షలతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు
● ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం ప్రారంభోత్సవం చేసిన ఉప ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజల అభివృాఎద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు సుమారు 22 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. ముందుగా చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో నాగిలిగొండ నుండి కొండవనమాల వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగిలిగొండ నుండి గొల్లెనపాడు వరకు 7 కోట్ల 10 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం, ఆఫీస్, స్టోర్ రూం భవనాన్ని ప్రారంభోత్సవం చేసారు. అలాగే జగన్నాధపురం లో వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి రేపల్లేవాడ వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాధపురం వరకు ఒక కోటి రూపాయలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు, పందిళ్లపల్లిలో పందిళ్లపల్లి నుండి మత్కే పల్లి వరకు 8 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అభివృాఎద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజా ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, చాలా రోజుల తర్వాత పేద విద్యార్థుల గురించి ఆలోచించి కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృా ఎధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు.

**చిన్నారి లాత్రికకు అన్నప్రాసన చేసిన డిప్యూటీ సీఎం భట్టి**

చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో కామేపల్లి మండలం అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన ఉపేందర్- పద్మ దంపతుల కుమార్తె లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు..జగన్నాధపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఉపేందర్- పద్మ దంపతులు కలిసి తన కుమార్తెకు అన్నప్రాసన చేయాలని అభ్యర్థించగా వారి కోరికను మన్నించి చిన్నారి లాత్వికకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నప్రాసన చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా అన్నప్రాసన పొందిన చిన్నారి లాత్విక అదృా ఎష్టవంతురాలని ఆలయ పండితులు పేర్కొనగా, తమ జీవితంలో ఈ రోజు మర్చిపోలేనిదని ఆ చిన్నారి తల్లిదండ్రులు వాపోయారు. దీనికి ముందు స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. పూర్ణకుంభంతో పండితులు స్వాగతం పలికి స్వామివారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ. ఎల్. రాజేందర్ గౌడ్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, ఆర్ డబ్ల్యూ.ఎస్. అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ పురస్కరించుకొని విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు కొనసాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాకముందే ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కొనసాగిస్తున్నారని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆధారాభిమానాలను చూరగొంటుందని అభిప్రాయపడ్డారు.

## సామాజిక వివక్ష రూపుమాపేందుకు సర్వే దోహదం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంతడ్డి రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక వివక్షను రూపుమాపేందుకు దోహదపడుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. సమ గ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బాగ్అంబర్పేటలో కాంగ్రెస్పార్టీ ఆధ్వ ర్యంలో గురువారం రాహుల్ గాంధీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. హనుమంత రావుతో పాటు అంబర్పేట కాంగ్రెస్పార్టీ ఇన్చార్జి డాక్టర్ సి. రోహిణడ్డి హాజరై క్షీరాభిషేకం చేశారు. అలాగే, అంబర్పేట డీఎంసీ మారుతి దివాకర్ ఆధ్వర్యం లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో పాల్గొని ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. అనంతరం వి.హనుమంత రావు మాట్లాడుతూ, జనాభాకు అనుగుణంగా రాజ్యాంగ ఫలాలు అన్ని కులాలకు అందాలంటే సమగ్ర కులగణన జరగాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించిందన్నారు. ఇందులో భాగంగానే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి చేత ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తర్వాత దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రల్లో ఈ సర్వేను నిర్వహించేలా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. రోహిణ్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జరిగే సర్వేలో ప్రజలందరూ పాల్గొనే విధంగా కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు కృాఎషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శంబుల ఉష్రశీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శంబుల శ్రీకాంత్గౌడ్, ఖైర తాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృాఎష్ణగౌడ్, మాజీ కార్పొరేటర్లు రాంబాబు, వుల్లా నారాయణ స్వామి, పులిజగన్, గరిగంటి శ్రీదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన రైతులకూ రుణమాఫీ

● ఇప్పటికే రుణమాఫీకి రూ. 18 వేల కోట్లు విడుదల
● డిసెంబర్‌లో మిగిలిన రూ. 13 వేల కోట్ల విడుదలచేస్తాం ● మంత్రి పొంగులేటి కీలక ప్రకటన..




హైదరాబాద్ః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ.. ఆ మేరకు చర్యలు చేపట్టింది. తెలంగాణలో రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు అవుతుందని తెలిపింది. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూలై - ఆగస్టు నెలల్లో రూ. 2 లక్షలలోపు రుణాలు ఉన్న వారి ఖాతాల్లో రుణమాఫీ నిధులను జమ చేసింది. ఇందుకోసం ప్రభుత్వం రూ. 18 వేల కోట్లను విడుదల చేసింది. అయితే రుణమాఫీ పూర్తిస్థాయిలో చేసేందుకు ఇంకా రూ. 13 వేల కోట్లను విడుదల చేయాల్సి ఉంది. అయితే తమ ప్రభుత్వం రూ. 31 వేల కోట్ల రుణమాఫీపై మాట నిలబెట్టుకుంటుందని.. మిగిలిన మొత్తం కూడా త్వరలోనే విడుదల చేస్తామని పలువురు మంత్రులు ఇదివరకే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రైతు రుణమాఫీపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం రోజున తొర్రూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలచేశారని మండిపడ్డారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అభివృాఎద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని పాలన సాగిస్తున్నామని చెప్పారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా బడ్జెట్లో రైతన్న కోసం రూ. 72 వేల కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. అధికారం చేపట్టిన తర్వాత రైతుబంధు కింద దాదావు రూ. 7,800 కోట్లను అందజేశామని చెప్పారు. అర్హులైన రైతన్నలకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. రైతు రుణమాఫీకి రూ. 18 వేలు కోట్లు విడుదల చేశామని.. మిగిలిన రూ. 13 వేల కోట్లను కూడా ఈ డిసెంబర్లోపే చేస్తామని తెలిపారు.

రైతు రుణమాఫీ కోసం రూ. 18 వేల కోట్లు ఖర్చు చేశాం. దీనిని జీర్ణించుకోలేక రూ. 31 వేల కోట్లు ఇస్తానని, రూ. 18 వేల కోట్లే ఇచ్చారు.. మిగిలిన రూ. 13 వేల కోట్లు ఎక్కడ అని ప్రతిపక్ష నేతలు అడుగుతున్నారు. ప్రభుత్వం రూ. 13 వేల కోట్లు ఎగ్గొట్టిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మేము ఎన్నికల కోసం రుణమాఫీ చేయలేదు. పార్లమెంట్ ఎన్నికలయ్యాకే రుణమాఫీ చేశాం. ఇంకా రూ. 13 వేల కోట్లు చేయాల్సి ఉంది.. తలతాకట్టు పెట్టి అయినా మీరు చేసిన అప్పులను తీరుస్తూ, ఆ మొత్తాన్ని ఈ డిసెంబర్లోపే ఇస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. తాము పూర్తి రుణమాఫీ చేశాక బీఆర్ఎస్ నేతలు వారి తల ఏ టైర్ కింద పెడతారో ఆలోచన చేసుకోవాలని అన్నారు. రైతులకు రైతు భరోసా తప్పకుండా అందజేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వం రైతు బంధు ద్వారా బీఆర్ఎస్ బినామీలకు దోచిపెట్టిందని తెలిపారు. ఈ అక్రమాలను అడ్డుకుంటామని.. అందుకే రైతు భరోసా లేటు అయిందని, అంతేతప్ప రైతు భరోసా ఇవ్వొద్దని కాదని చెప్పారు.

## తెలంగాణలో నిలిచిపోయిన మద్యం సరఫరా

● లిక్కర్ బాటిల్స్ పై గరిష్టంగా 70 రూపాయల వరకు పెంచే అవకాశం
● సవరించనున్న మద్యం ధరలతో సర్కారుకు నెలకు రూ.1000 కోట్ల అదనపు ఆదాయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో మందుబాబులకు ఇబ్బందులు తలెత్తాయి. ఎందుకంటే రాష్ట్ర వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది. సాంకేతిక సమస్యల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా మద్యం డెలివరీ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆన్ లైన్ ద్వారానే డిపోల నుంచి మద్యం దుకాణాలకు సరఫరా, బిల్లింగ్ ప్రక్రియ జరుగుతోంది. కానీ సర్వర్లు మొరాయిస్తుండటంతో మద్యం సరఫరాకు బుధవారం (నవంబర్ 6 తేదీ) నాడు బ్రేకులు పెడ్డాయి. టెక్నికల్ ప్రాబ్లం వల్ల అటు డీలర్లు డిపోల నుంచి మద్యం తెచ్చుకోలేకపోతున్నారు. ఇటు మందుబాబులకు కొన్ని ప్రాంతాల్లో తమకు కావలసిన బ్రాండ్లు దొరకడం లేదు. కొన్ని బ్రాండ్ల మద్యం ఇదివరకే అయిపోనట్లు సమాచారం. కనీసం రాత్రిలోపు అయినా సర్వర్ల సమస్య పరిష్కారం అయితే తెలంగాణలో మద్యం సరఫరా మళ్లీ మొదలవుతుందని అధికారులు చెబుతున్నారు.

తెలంగాణలో మందు బాబులకు త్వరలోనే భారీ షాక్ తగలనుంది. ప్రభుత్వానికి అదనపు ఆదాయం కోసం ఎక్సైజ్ శాఖ త్వరలో మద్యం ధరలు పెంచడానికి ప్లాన్ సిద్ధం చేస్తోందని ప్రచారం కావడం తెలిసిందే. ఒక్కో బీరుపై దాదావు రూ.20 వరకు ధర పెంచుతారని, అదే విధంగా లిక్కర్ బాటిల్స్ పై గరిష్టంగా 70 రూపాయల వరకు పెంచే అవకాశం కనిపిస్తోంది. కొత్తగా సవరించనున్న మద్యం ధరలతో తెలంగాణ ప్రభుత్వానికి అదనపు ఆదాయం నెలకు రూ.1000 కోట్ల వరకు సమకూరేలా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటుంది. ఇటీవల మద్యం విక్రయాలతో తెలంగాణ దేశంలో అగ్ర స్థానంలో నిలవడం తెలిసిందే. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ వెల్లడించిన సర్వే ప్రకారం.. గత ఏడాది తెలంగాణలో సగటున ఒక వ్యక్తి మద్యం కోసం రూ.1,623 ఖర్చు చేశారు. ఏపీలో సగటున రూ.1,306, పంజాబ్ లో రూ.1,245, ఛత్తీస్ గఢ్ లో రూ.1,227 ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

## సీఎం రేవంత్ కు అభినందనలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ..సీఎం రేవంత్ రెడ్డికి నంది ప్రతిమను బాహూకరించి, జన్మదిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుండి శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు.



# నా అరెస్ట్ నీకు బర్త్‌డే గిఫ్ట్

● రేవంత్‌కు కేటీఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు ● ఏసీబీ లాంటి ప్రభుత్వ ఏజెన్సీలను ఎప్పుడు పంపిన స్వాగతమంటూ ట్వీట్ ● ఫార్ములా రేస్ నిర్వహణపై ఆరోపణలు ● కక్ష సాధింపు చర్యలంటున్న బీఆర్ఎస్ ● తను హైదరాబాద్‌లోనే ఉన్నానని, అరెస్టుకు రెడీ అంటూ వ్యాఖ్యలు ● జైలుకెళ్ళొచ్చి పాదయాత్ర చేస్తా నంటున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ః నేను హైదరాబాద్లో ఉన్నాను. మీ ఏసీబీ అధికారులు ఎప్పుడైనా రావచ్చు. వారికి నా స్వాగతం. వారితో మీ పుట్టినరోజు కేక్ కట్ చేయాస్తా. టీ, బిస్కెట్లు కూడా ఇస్తాను అని ట్విటర్ వేదికగా శుభాకాంక్షలు తెలువుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. ఇకపోతే అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళ్తున్నారని పలు మీడియా కథనాలు వచ్చాయి. వీటిని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ ట్వీట్ చేశారు. కేటీఆర్ పరువు తీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జర్నలిజాన్ని జోక్ మార్చకండి అంటూ హితవు పలికారు. కేటీఆర్ హైదరాబాద్లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు . ట్వీట్ను ట్యాగ్ చేస్తూ కేటీఆర్...ఇవాళ సీఎం పుట్టిన రోజూ సందర్భంగా స్పందిస్తూ.. నేను ఎక్కడికి వెళ్లలేదు హైదరాబాద్లోనే వున్నా ఎప్పుడైనా రావచ్చు అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు. ఇకపోతే బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్లో నిర్వహించినా ఫార్ములా ఈ-రేసులో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రెండోసారి రేసు నిర్వహణకు విదేశీ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారని...హెచ్ఎండీఏ నుంచి అనుమతి లేకుండా రూ. 55 కోట్లు బదిలీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. అయితే ఈ ఆరోపణలు నాటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్కు చుట్టుకోనుందని.....అరెస్టు తప్పదనే ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో అటెన్షన్ డైవర్షన్ కోసమే ఫార్మూలా రేస్పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనికి భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఉండాలని సూచిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని అరెస్టు చేసినందుకే కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఫార్ములా ఈ రేసింగ్ను తెరపైకి తీసుకువచ్చారని ఆరోపిస్తోంది బీఆర్ఎస్. హైదరాబాద్ బ్రాండ్ ఈమేజ్ పెంచేందుకు ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే అవకతవకలంటూ దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ మండిపడుతుంది.

ఫార్ములా ఈ రేసింగ్ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శిస్తే ఒక వేళ కేసు పెట్టి జైలుకు తరలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు కూడా సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులను సన్నద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ధైర్యంగా ప్రభుత్వ వైఫల్యాలపై గళమెత్తాలని, ఆరు గ్యారంటీలు, 420 హామీలపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం కేసులకు భయపడేది లేదని ప్రకటించారు. జైలుకు వెళ్తాం వెళ్లివచ్చిన తర్వాత పాదయాత్ర చేపడతానని చెప్పుకొచ్చారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సూత్రధారి ప్రభాకర్ రావుకు

# అమెరికా గ్రీన్ కార్డు?

● ఇప్పటికే పాస్ పోర్ట్ రద్దు ● అమెరికన్ ఎంబేసికి తెలియని సమాచారం?



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ ఓఎస్డీ టి.ప్రభాకర్ రావుకు అమెరికాలో గ్రీన్ కార్డు మంజూరైంది. అమెరికాలోనే స్థిరపడిన ఆయన కుటుంబ సభ్యుల స్పాన్సర్షిప్ ప్రభాకర్ రావుకు తాజాగా గ్రీన్ కార్డు మంజూరైనట్లు ప్రచారం జరుగుతుంది. ఈ పరిణామం కేసు దర్యాప్తును ప్రభావితం చేసే అంశంగా మారింది. ఫోన్ అక్రమ ట్యాపింగ్ వ్యవహారం బహిర్గతమైన క్రమంలో ఆయన అమెరికా వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. ఎస్ఐబీ అదనపు ఎస్పీ రమేశ్ మార్చి 10వ తేదీన పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా 11న అమెరికా వెళ్లిన ప్రభాకర్ రావు అప్పటి నుంచి అక్కడే ఉన్నారు. మరోవైపు దర్యాప్తు క్రమంలో పోలీసులు నలుగురు పోలీసు అధికారుల్ని అరెస్టు చేయడంతోపాటు ఆయన్ను కేసులో ప్రధాన నిందితుడిగా చేర్చారు. అనంతరం న్యాయస్థానంలో అభియోగపత్రం నమోదు చేశారు. అప్పటి నుంచి ఆయన్ని అమెరికా నుంచి రప్పించే ప్రయత్నాలు చేశారు. ఆయనకు మెయిల్ ద్వారా నోటీసులు పంపారు. వైద్య చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లిన తాను ఇల్లినాయిస్ అరోరాలో ఉన్నట్లు ఆయన హైదరాబాద్ పోలీసులకు సమాచారమిచ్చారు. జూన్ నెలలో తన వీసా గడువు ముగుస్తున్న క్రమంలో వైద్యులు అనుమతిస్తే హైదరాబాద్ వస్తానని పేర్కొన్నారు. అయితే గడువు దాటినా రాకుండా అక్కడే ఉన్నారు. మార్చిలో మూడు నెలల కాలపరిమితితో కూడిన వీసాపై అక్కడకు వెళ్లిన ఆయన, గడువును మరో ఆరునెలలకు పొడిగించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆయనపై లుక్అవుట్ నోటీసు జారీ చేశారు. ఇంటర్ పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించే ప్రయత్నాల్ని ముమ్మరం చేశారు.

ఆయన పాస్ పోర్టును సైతం రద్దు చేశారు. ఈ విషయాన్ని విదేశాంగ శాఖ ద్వారా అమెరికా పోలీసులకు చేరవేసే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రభాకర్రావుకు అమెరికాలో గ్రీన్ కార్డు మంజూరైనట్లు తెలుస్తోంది. గ్రీన్కార్డు దొరకావడంతో ప్రభాకర్ రావు ఎంత కాలమైనా అమెరికాలో ఉండే వెసులుబాటు లభించింది. ఇప్పట్లో ఆయన హైదరాబాదు వచ్చే అవకాశాలు లేవనే చర్చ జరుగుతోంది. అయితే ఇప్పటికే ఆయన పాస్పోర్టు రద్దయిన నేపథ్యంలో ఆ సమాచారం అమెరికాలోని భారత ఎంబసీ ద్వారా అక్కడి యంత్రాంగానికి చేరవేస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనే చర్చ పోలీసు వర్గాల్లో సాగుతోంది.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు సత్కారం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ లోని కార్ప్ టీం సొల్యూషన్స్ కంపెనీ సీఈవో టి.రాజశేఖర్ చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ (సిఎస్ఓ) డాక్టర్ కేశిరాజు రాంప్రసాద్ డైరెక్టర్ ఎస్.శేషారెడ్డి తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణలోని ఇంజనీరింగ్ మరియు డిగ్రీ విద్యార్థుల్లోని విద్యా నైపుణ్యాలను సాఫ్ట్ వేర్ స్కిల్స్ కు సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చు తద్వారా వారిని వివిధ పరిశ్రమలకు తగిన నైపుణ్యాలతో సిద్ధపరచడం మరియు వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ఈ టూల్ సహాయ పడుతుందని వివరించడం జరిగింది. మరియు తెలంగాణలోని పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టే విదేశీ పారిశ్రామికవేత్తలను ఆకర్షించడానికి అనువైన ఒక సాఫ్టవేర్ ప్లాట్ ఫారం కూడా రూపొందించడం జరిగిందని వారికి వివరించడం జరిగింది. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలో వివిధ రంగాలలో అగ్రగామిగా ఉంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని, విద్యార్థులకు ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తుందని, ఐటి, ఫార్మా రంగాలలో పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ రాష్ట్రం అత్యంత అనుకూలమైనదని ఈ సందర్భంగా వారికి తెలిపారు. ఈ కంపెనీ తయారు చేసిన రెండు సాధనాలు తెలంగాణా రాష్ట్రానికి ఎంత ఉపయోగకరమైనవని మరింత అభివృద్ధి చేసి మరలా కలవాల్సిందిగా కోరారు,ఈ సందర్భంగా సీఈఓ రాజశేఖర్ ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీపీఎస్సీ మెంబర్ సీతారామరాజు లను కలిసి అభినందించారు.


THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA. INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF THE STOCK EXCHANGES IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED ("**SEBI ICDR REGULATIONS**").

(Please scan this QR code to view the DRHP)

Sai — Make it better together

# SAI LIFE SCIENCES LIMITED

Our Company was originally incorporated as 'Sai Dru Syn Laboratories Limited' at Hyderabad, Telangana (erstwhile Andhra Pradesh) as a public limited company under the Companies Act, 1956, pursuant to a certificate of incorporation dated January 25, 1999, issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. Our Company received the certificate of commencement of business from Registrar of Companies, Andhra Pradesh at Hyderabad on February 17, 1999. Subsequently, the name of our Company was changed from 'Sai Dru Syn Laboratories Limited' to 'Sai Life Sciences Limited' pursuant to a Shareholders' resolution in an extraordinary general meeting held on December 11, 2003 and a fresh certificate of incorporation dated December 16, 2003 consequent to change of name was issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. Thereafter, the name of the Company was changed from 'Sai Life Sciences Limited' to 'Sai Advantium Pharma Limited' pursuant to a Shareholders' resolution in an extraordinary general meeting held on August 16, 2006 and a fresh certificate of incorporation dated August 30, 2006 consequent to change of name was issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. Subsequently, the name of our Company was changed from 'Sai Advantium Pharma Limited' to its present name, 'Sai Life Sciences Limited' pursuant to a Shareholders' resolution in an extraordinary general meeting held on April 20, 2012 and a fresh certificate of incorporation dated May 28, 2012 consequent to change of name was issued by the Registrar of Companies, Andhra Pradesh at Hyderabad. For further details, see "*History and Certain Corporate Matters – Brief History of our Company*" on page 183 of the Draft Red Herring Prospectus dated July 29, 2024 ("**DRHP**").

**Registered Office:** Plot No. DS- 7, IKP Knowledge Park, Turkapally Village, Shameerpet Mandal, Medchal – Malkajgiri District, Hyderabad 500 078, Telangana, India
**Corporate Office:** L4- 01 & 02, SLN Terminus Survey, Survey no. 133, Gachibowli Miyapur Road, Gachibowli, Hyderabad 500 032, Telangana, India
**Tel:** +91 40 6815 6000; **Website:** www.sailife.com; **Contact person:** Runa Karan, Company Secretary, Compliance Officer and Legal Head
**E-mail:** investors@sailife.com; **Corporate Identity Number:** U24110TG1999PLC030970

**OUR PROMOTERS: KANUMURI RANGA RAJU, KRISHNAM RAJU KANUMURI, KANUMURI MYTREYI, SAI QUEST SYN PRIVATE LIMITED, MARIGOLD PARTNERS, SUNFLOWER PARTNERS, TULIP PARTNERS AND LILY PARTNERS**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH ("EQUITY SHARES") OF SAI LIFE SCIENCES LIMITED (OUR "COMPANY" OR THE "COMPANY") FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE (INCLUDING A PREMIUM OF ₹[●] PER EQUITY SHARE) ("OFFER PRICE") AGGREGATING UP TO ₹[●] MILLION (THE "OFFER") COMPRISING A FRESH ISSUE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH AGGREGATING UP TO ₹8,000.00 MILLION (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO 61,573,120 EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH AGGREGATING UP TO ₹[●] MILLION (THE "OFFER FOR SALE"), CONSISTING OF UP TO 6,454,780 EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY SAI QUEST SYN PRIVATE LIMITED ("PROMOTER SELLING SHAREHOLDER"), UP TO 45,721,080 EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY TPG ASIA VII SF PTE LTD ("TPG"), UP TO 6,862,260 EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY HBM PRIVATE EQUITY INDIA (COLLECTIVELY WITH TPG, "INVESTOR SELLING SHAREHOLDERS") AND UP TO 2,535,000 EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY CERTAIN PERSONS LISTED IN THE DRAFT RED HERRING PROSPECTUS (THE "OTHER SELLING SHAREHOLDERS") (THE PROMOTER SELLING SHAREHOLDER, INVESTOR SELLING SHAREHOLDERS AND OTHER SELLING SHAREHOLDERS, THE "SELLING SHAREHOLDERS" AND SUCH EQUITY SHARES, THE "OFFERED SHARES").**

**THE OFFER INCLUDES A RESERVATION OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH, AGGREGATING UP TO ₹[●] MILLION (CONSTITUTING UP TO [●] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL, FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES ("EMPLOYEE RESERVATION PORTION"). THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". THE OFFER AND THE NET OFFER SHALL CONSTITUTE [●] % AND [●] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY, RESPECTIVELY. THE PRICE BAND AND THE MINIMUM BID LOT SHALL BE DECIDED BY OUR COMPANY IN CONSULTATION WITH THE BRLMS AND WILL BE ADVERTISED IN ALL EDITIONS OF [●], AN ENGLISH NATIONAL DAILY NEWSPAPER, ALL EDITIONS OF [●], A HINDI NATIONAL DAILY NEWSPAPER AND THE [●] EDITION OF [●], A TELUGU DAILY NEWSPAPER (TELUGU BEING THE REGIONAL LANGUAGE OF TELANGANA, WHERE OUR REGISTERED OFFICE IS LOCATED), EACH WITH WIDE CIRCULATION, AT LEAST TWO WORKING DAYS PRIOR TO THE BID/ OFFER OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE STOCK EXCHANGES FOR THE PURPOSE OF UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES IN ACCORDANCE WITH THE SEBI ICDR REGULATIONS.**

## NOTICE TO INVESTORS

With reference to the draft red herring prospectus dated July 29, 2024 (the **"DRHP"**) filed with SEBI and the Stock Exchanges, the potential Bidder may note:

1. Subsequent to the filing of the DRHP and pursuant to the deed of gift dated July 10, 2024 (**"Gift Deed"**) entered into by and among TPG Asia VII SF Pte Ltd, HBM Private Equity India, Kanumuri Ranga Raju, Kanumuri Mytreyi, Krishnam Raju Kanumuri, Sai Quest Syn Private Limited and certain other parties, certain shareholders of the Company (**"Doners"**) have gifted some of their Equity Shares to the Promoters and certain members of the Promoter Group, (**"Donees"**) (such transactions, the **"Transactions"**).
Set forth hereunder are the details of the Transactions:

| S. No. | Date of Transfer | Doner | Donee | Number of Equity Shares transferred | Percentage of total pre-Offer paid up Equity Share capital of the Company (on a fully diluted basis) (%)* | Price per Equity Share (in ₹) |
|---|---|---|---|---|---|---|
| 1. | November 4, 2024 | Jagdish Viswanath Dore | Gokaraju Lakshmi Tanuja | 4,900 | Negligible | Nil |
| 2. | November 5, 2024 | HBM Private Equity India | Ranga Raju Kanumuri (a Partner of Lily Partners) | 177,050 | 0.09% | Nil |
| 3. | November 5, 2024 | HBM Private Equity India | Kanumuri Mytreyi (a Partner of Tulip Partners) | 29,960 | 0.02% | Nil |
| 4. | November 5, 2024 | TPG Asia VII SF Pte Ltd | Kanumuri Mytreyi (a Partner of Tulip Partners) | 208,180 | 0.11% | Nil |
| 5. | November 5, 2024 | TPG Asia VII SF Pte Ltd | Ranga Raju Kanumuri (a Partner of Sunflower Partners) | 399,830 | 0.21% | Nil |
| 6. | November 5, 2024 | TPG Asia VII SF Pte Ltd | Kanumuri Mytreyi (a Partner of Marigold Partners) | 568,950 | 0.30% | Nil |
| 7. | November 5, 2024 | TPG Asia VII SF Pte Ltd | Sai Quest Syn Private Limited | 283,400 | 0.15% | Nil |
| 8. | November 5, 2024 | TPG Asia VII SF Pte Ltd | Gokaraju Subba Raju | 9,370 | Negligible | Nil |
| 9. | November 5, 2024 | TPG Asia VII SF Pte Ltd | Kanumuri Ranga Raju | 4,340 | Negligible | Nil |
| 10. | November 5, 2024 | Marcel Johannes Velterop | Kanumuri Krishnam Raju | 5,960 | Negligible | Nil |
| 11. | November 5, 2024 | Fred Cohen | Kanumuri Krishnam Raju | 9,800 | 0.01% | Nil |
| 12. | November 6, 2024 | Dinesh Patel | Kanumuri Krishnam Raju | 7,840 | Negligible | Nil |
| 13. | November 6, 2024 | Sameer Paigankar | Gokaraju Subba Raju | 7,840 | Negligible | Nil |
| 14. | November 6, 2024 | Sameer Paigankar (Jt With Sheela Paigankar) | Gokaraju Lakshmi Tanuja | 2,160 | Negligible | Nil |
| 15. | November 6, 2024 | Ravindra Varma Nandyala | Gokaraju Subba Raju | 310 | Negligible | Nil |
| 16. | November 6, 2024 | Anita Nandyala | Gokaraju Subba Raju | 82,050 | 0.04% | Nil |
| 17. | November 6, 2024 | Anisha Nandyala (Jt with Ravindra Varma Nandyala) | Gokaraju Lakshmi Tanuja | 7,840 | Negligible | Nil |
| 18. | November 6, 2024 | KV Satyanarayana Raju | Gokaraju Subba Raju | 19,610 | 0.01% | Nil |
| 19. | November 6, 2024 | Radha Padma | Kanumuri Sudha | 980 | Negligible | Nil |
| 20. | November 6, 2024 | Narottam Puri Goswami | Gokaraju Lakshmi Tanuja | 2,940 | Negligible | Nil |
| 21. | November 6, 2024 | D Ramaa | Gokaraju Lakshmi Tanuja | 1,960 | Negligible | Nil |
| 22. | November 6, 2024 | P.Trivikrama Prasad | Kanumuri Mytreyi (a Partner of Marigold Partners) | 9,800 | 0.01% | Nil |
| 23. | November 6, 2024 | Hitesh Patel | Krishnam Raju Kanumuri | 14,710 | 0.01% | Nil |
| 24 | November 7, 2024 | TPG Asia VII SF Pte Ltd | Krishnam Raju Kanumuri | 20,090 | 0.01% | Nil |
| 25 | November 7, 2024 | Bharathi Srivari | Gokaraju Subba Raju | 16,070 | 0.01% | Nil |
| 26 | November 7, 2024 | Bharathi Srivari | Kanumuri Mytreyi | 1,580 | Negligible | Nil |
| 27 | November 7, 2024 | Anjelica Nandyala (Jt with Ravindra Varma Nandyala) | Gokaraju Lakshmi Tanuja | 7,840 | Negligible | Nil |
| 28 | November 7, 2024 | Raju Penmasta | Gokaraju Subba Raju | 56,200 | 0.03% | Nil |
| 29 | November 7, 2024 | Aruna Penmasta | Gokaraju Subba Raju | 42,420 | 0.02% | Nil |
| 30 | November 7, 2024 | K.Anuradha | Sudha Kanumuri | 1,960 | Negligible | Nil |
| 31 | November 7, 2024 | Madhu Kilaru | Ranga Raju Kanumuri (a Partner of Sunflower Partners) | 9,470 | Negligible | Nil |
| 32 | November 7, 2024 | Greg Ludetke | Gokaraju Lakshmi Tanuja | 4,900 | Negligible | Nil |

*The percentage of the Equity Share capital on a fully diluted basis has been calculated assuming exercise of 3,477,280 vested options under ESOP Schemes, as applicable.*

Pursuant to the aforesaid Transactions, the shareholding of the relevant Promoters and the Promoter Group members who have received the Equity Shares pursuant to the transaction by the Doners, as on the date of this intimation is as follows:

| S. No. | Name | No. of Equity Shares held post completion of the Transaction** | Percentage of total pre-Offer paid-up Equity Share Capital of the Company (on a fully diluted basis) (%)* |
|---|---|---|---|
| 1. | Krishnam Raju Kanumuri | 3,008,400 | 1.56% |
| 2. | Gokaraju Subba Raju | 9,621,170 | 5.00% |
| 3. | Kanumuri Mytreyi | 61,580 | 0.03% |
| 4. | Gokaraju Lakshmi Tanuja | 1,333,750 | 0.69% |
| 5. | Kanumuri Sudha | 502,940 | 0.26% |
| 6. | Sai Quest Syn Private Limited | 11,045,880 | 5.74% |
| 7. | Kanumuri Ranga Raju | 169,340 | 0.09% |
| 8. | Ranga Raju Kanumuri (a Partner of Lily Partners) | 6,900,740 | 3.58% |
| 9. | Kanumuri Mytreyi (a Partner of Tulip Partners) | 9,282,060 | 4.82% |
| 10. | Kanumuri Mytreyi (a Partner of Marigold Partners) | 22,185,550 | 11.52% |
| 11. | Ranga Raju Kanumuri (a Partner of Sunflower Partners) | 15,593,570 | 8.10% |

** The percentage of the Equity Share capital on a fully diluted basis has been calculated assuming exercise of 3,477,280 vested options under ESOP Schemes, as applicable.*
*** The above also includes Equity Shares issued on conversion of 480,000 CCPS pursuant to board resolution dated November 06, 2024.*

2. Further, the Doners and Donees are the Promoter, Director Promoter Group entities and the shareholders of the Company, as applicable, and except such association are not connected in any manner with the Company/the Promoter/ Promoter group/ Directors or KMPs /Subsidiaries and their directors and KMPs.
3. In respect of the Transactions, a risk factor will be added in the "Risk Factors" section of the RHP and Prospectus as provided below:
***"Some of our shareholders have transferred 2,020,310 Equity Shares to our Promoter and certain members of the Promoter Group as a gift pursuant to the gift deed dated July 10, 2024 which has resulted in an increase in the pre-Offer shareholding of the Promoters and certain members of the Promoter Group.***
Pursuant to the deed of gift dated July 10, 2024 entered into by and among TPG Asia VII SF Pte Ltd, HBM Private Equity India, Kanumuri Ranga Raju, Kanumuri Mytreyi, Krishnam Raju Kanumuri, Sai Quest Syn Private Limited and certain other parties, read with supplementary letter dated October 8, 2024, certain shareholders of our Company have gifted 2,020,310 Equity Shares to the Promoters and certain members of Promoter Group, namely, Gokaraju Lakshmi Tanuja, Gokaraju Subba Raju and Kanumuri Sudha (**"Donees"**) in compliance with the applicable laws, including Income Tax Act for assisting in growing the business of the Company. This has resulted in an increase in the pre-Offer shareholding of the Donees without paying any consideration. The aforesaid transfers did not involve any quid pro quo arrangement with any of the parties involved. Further, these transfers were not contingent on the receipt of the observations from SEBI or the filing of updated draft red herring prospectus with the SEBI."
4. The disclosures with respect to the Transactions shall be updated at all relevant places, including the "Summary of the Offer Document", "Capital Structure", "Basis for the Offer Price", "History and Certain Corporate Matters" and "Our Promoters and Promoter Group" sections, as applicable, in the Red Herring Prospectus and Prospectus.

| BOOK RUNNING LEAD MANAGERS | | | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|---|---|
| kotak® Investment Banking | IIFL CAPITAL | Jefferies | Morgan Stanley | KFINTECH |
| **Kotak Mahindra Capital Company Limited**<br>1st Floor, 27 BKC, Plot No. C – 27<br>"G" Block, Bandra Kurla Complex<br>Bandra (East), Mumbai 400 051<br>Maharashtra, India<br>**Tel:** +91 22 4336 0000<br>**E-mail:** sailife.ipo@kotak.com<br>**Website:** https://investmentbank.kotak.com<br>**Investor Grievance ID:** kmccredressal@kotak.com<br>**Contact Person:** Ganesh Rane<br>**SEBI Registration Number:** INM000008704 | **IIFL Capital Services Limited**<br>(formerly known as IIFL Securities Limited)<br>24th Floor, One Lodha Place,<br>Senapati Bapat Marg, Lower Parel (West)<br>Mumbai 400 013, Maharashtra, India<br>**Tel:** + 91 22 4646 4728<br>**E-mail:** sailife.ipo@iiflcap.com<br>**Investor Grievance E-mail:** ig.ib@iiflcap.com<br>**Website:** www.iiflcap.com<br>**Contact Person:** Yogesh Malpani / Pawan Kumar Jain<br>**SEBI Registration Number:** INM000010940 | **Jefferies India Private Limited**<br>Level 16, Express Towers,<br>Nariman Point, Mumbai 400 021<br>Maharashtra, India<br>**Tel:** +91 22 4356 6000<br>**E-mail:** SaiLife.IPO@jefferies.com<br>**Website:** www.jefferies.com<br>**Investor Grievance ID:** jipl.grievance@jefferies.com<br>**Contact Person:** Suhani Bhareja<br>**SEBI Registration No:** INM000011443 | **Morgan Stanley India Company Private Limited**<br>18th Floor, Tower 2, One World Center<br>Plot 841, Jupiter Textile Mill Compound<br>Senapati Bapat Marg, Lower Parel<br>Mumbai – 400 013, Maharashtra, India<br>**Tel:** +91 22 6118 1000<br>**E-mail:** sailifeipo@morganstanley.com<br>**Investor Grievance ID:** investors_india@morganstanley.com<br>**Website:** www.morganstanley.com/india<br>**Contact Person:** Sumit Kumar Agarwal<br>**SEBI Registration No:** INM000011203 | **KFin Technologies Limited**<br>Selenium, Tower B, Plot No- 31 and 32<br>Financial District, Nanakramguda,<br>Serilingampally, Hyderabad 500 032<br>Telangana, India<br>**Tel:** +91 40 6716 2222<br>**E-mail:** sailifesciences.ipo@kfintech.com<br>**Investor Grievance ID:** einward.ris@kfintech.com<br>**Website:** www.kfintech.com<br>**Contact Person:** M. Murali Krishna<br>**SEBI Registration Number:** INR000000221 |

All capitalized terms used and not specifically defined herein shall have the meaning ascribed to them in the DRHP.

For **SAI LIFE SCIENCES LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Runa Karan
Company Secretary, Compliance Officer and Legal Head

Place: Hyderabad
Date: November 8, 2024

**SAI LIFE SCIENCES LIMITED.** is proposing, subject to, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offer of its Equity Shares and has filed the DRHP dated July 29, 2024 with the SEBI. The DRHP is available on the website of the Company at www.sailife.com, SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Limited at www.bseindia.com and www.nseindia.com, respectively, and the BRLMs, i.e. Kotak Mahindra Capital Company Limited, IIFL Securities Limited, Jefferies India Private Limited and Morgan Stanley India Company Private Limited at https://investmentbank.kotak.com, www.iiflcap.com, www.jefferies.com and www.morganstanley.com/india, respectively. Any potential investor should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, please see the section entitled "***Risk Factors***" of the RHP, when filed. Potential investors should not rely on the DRHP for making any investment decision.

This announcement does not constitute an invitation or offer of securities for sale in any jurisdiction. The Equity Shares offered in the Offer have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended (the "**U.S. Securities Act**") or any state securities laws in the United States, and unless so registered, may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and in accordance with any applicable U.S. state securities laws. Accordingly, the Equity Shares are being sold in the United States only to "qualified institutional buyers", as defined in Rule 144A ("**Rule 144A**") under the U.S. Securities Act, pursuant to Rule 144A or another available exemption from the registration requirements thereunder, and in "offshore transactions" as defined in, and in reliance on, Regulation S ("**Regulation S**") under the U.S. Securities Act, and in accordance with the applicable laws of the jurisdictions where offers and sales are made.There will be no public offering of the Equity Shares in the United States.

Adfactors

సూర్య

హైదరాబాద్
శనివారం
9 నవంబర్ 2024


# సంపాదకీయం



suryaeditpage@gmail.com

ఐదేళ్ల నుంచి పండు ముసలివాళ్ల వరకు ఏ ఒక్కరిని తట్టినా స్మార్ట్ ఫోన్ కామన్ అయిపోయింది. ఆ స్మార్ట్ ఫోన్ వల్ల సోషల్ మీడియా భారీగా విస్తరించింది. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకొనేవరకు.. వీలైతే నిద్రను త్యాగం చేసి ఫోన్ను గుడ్లగూబలా చూసేంతగా.. పరిస్థితి మారిపోయింది. చివరికి బాత్రూంకి వెళ్లినా ఫోన్ తీసుకొని వెళ్లే పరిస్థితులు దాపురించాయి. ఇక.. పిల్లలకు సోషల్ మీడియా ఒక వ్యసనంగా తయారైంది. ఫోన్ లేకపోతే ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలూ ఉన్నాయి. ఫోన్ ఇవ్వకపోతే అన్నం తినబోమని మారాం చేయడం.. ఫోన్ కోసం ఏడవటం.. లాంటి ఘటనలు చూస్తూనే ఉన్నాం. దాంతో పిల్లలు చదువుతో పాటు.. వ్యాయామం వంటి శారీరక శ్రమకు దూరం అవుతున్నారు. ఆరోగ్యం దెబ్బతింటోందన్నది చేదు నిజం.

సోషల్ మీడియా దుష్ప్రభావాల నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించాలని సంకల్పించింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ ఏడాది ప్రారంభంలో సోషల్ మీడియా వినియోగానికి వయోపరిమితిని నిర్దేశిస్తూ ప్రతిపాదన చేసింది. ఈ చట్టాలను తొలుత రాష్ట్రాల స్థాయిలో ఆమోదం

## ఆదర్శంగా నిలవనున్న ఆస్ట్రేలియా

కోసం పంపిన ప్రధాని.. నవంబర్ చివరి నాటికి ఆస్ట్రేలియా పార్లమెంటులో ప్రవేశ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత.. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సోషల్ మీడియా సంస్థలకు ఏడాది సమయం ఇస్తామని, ఆ తర్వాత వాటి పనితీరును బట్టి నిర్ణయాలుంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా ప్రధానమంత్రి అంటోనీ అల్బనీస్ గురువారం ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించడం నిజంగా పిల్లల భద్రత నేపథ్యంలో తాము ఈ చర్యలకు దిగాల్సి వస్తోందనన్న ది మాత్రం వాస్తవం. సదరు ప్రభుత్వం తీసుకొనే నిర్ణయం పిల్లలకు, తల్లిదండ్రులకు మేలు చేకూరుస్తుం దనటంలో సందేహం లేదు. ఆస్ట్రేలియా ప్రభుత్వ నిర్ణయంతో ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, టిక్టాక్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ప్లాట్ఫాంలపై ప్రభావం పడనుందనిపిస్తోంది. 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా చూడటం ఆయా సంస్థలు, టెక్ కంపెనీలదే బాధ్యత అని.. తల్లిదండ్రులది కాదని ప్రధాని అల్బనీస్ నిర్ణయం వాస్తవమే. సోషల్ మీడియా వల్ల పిల్లలకు మంచి కంటే హాని ఎక్కువగా జరుగుతోందని.. పిల్లల భద్రతపై ఇప్పటికే తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని.. ఈ నేపథ్యంలో టెక్ కంపెనీలే బాధ్యత తీసుకొనేలా చట్టం చేయబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించటం హర్షణీయ పరిణామం. . ఈ నెలలోనే సంబంధిన చట్టాన్ని పార్లమెంట్లో ప్రవేశపెడతామనటం భేషైన నిర్ణయం . తాము తీసుకోబోయే నిర్ణయం ఒక్క ఆస్ట్రేలియాతోనే ఆగిపోదని.. ఆస్ట్రేలియాతో మొదలై.. ఇతర దేశాలకు విస్తరిస్తుందనటం కూడా వాస్తవం.

# కూటమిలో పవన్ ప్రతిపక్షమా..? అధికారపక్షమా..?

- అన్నీ మేమే అన్నట్టు వ్యవహరిస్తున్న జనసేనాని
- పదే పదే ఎక్కువగా లా అండ్ ఆర్డర్ కోసమే మాట్లాడుతున్న పవన్
- ఈ క్రమంలోనే హెూంమంత్రి అనితపై విమర్శలు
- పనితీరు మార్చుకోకుంటే హెూం శాఖ తీసుకుంటానని వ్యాఖ్యలు
- కూటమి పార్టీల నేతల మధ్య సమన్వయం కొరత సు స్పష్టం


పట్ట. హరిప్రసాద్
8790843009




కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతల మధ్య సమన్వయం కొరత స్పష్టంగా కనిపిస్తోంది. చివరికి పవన్ కళ్యాణ్ నేనే హెూంమంత్రి అయితే పరిస్థితి ఇలా ఉండేది కాదని, అవసరమైతే నేనే హెూంమంత్రి అవుతానంటూ చేసిన వ్యాఖ్యలపై తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయమవుతున్నాయి. కూటమి సర్కార్ లోని ఒక పార్టీ కా ర్యకర్తల పనితీరుపై మరో పార్టీ కార్యకర్తల విమర్శలు, ఒక మంత్రి పనితీరుపై మరో మంత్రి వ్యాఖ్యలు చేయడం ఆంధ్ర చరిత్రలోనే మొదటిగా చెప్పుకోవచ్చు. పవన్ తీరును చూస్తుంటే ఏమాత్రం సబబుగా కనిపించడం లేదు, అధికారం మాదే, ప్రతిపక్షమూ మాదే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. పవన్ వెనుక మరో లక్ష్యం ఉందనే విషయం స్పష్టమవుతోంది. నాణేనికి ఇరువైపులా ఉన్నట్లుగా పవన్ వ్యాఖ్యలు రెండు లేదా అంతకంటే ఎక్కువ కోణాల్లోనే చూడాల్సి వస్తోంది. ఏదైనా హెూంమంత్రి పోలీస్ విభాగానికి బాధ్యత మాత్రమే వహిస్తారు. ఏ ప్రభుత్వమైనా హెూం అనేది సీఎం కంటే తక్కువ స్థాయిలో ఉన్న వ్యక్తి, అనుకూలంగా ఉన్న వ్యక్తులకే ఇవ్వడం పరిపాటిగా వస్తోంది. హెూంమంత్రి ఎవరైనా కూడా లా అండ్ ఆర్డర్ మాత్రం సీఎం చేతిలోనే ఉంటుంది. ఇది పవన్ కు తెలియకుండా ఉంటుందనేది అవాస్తవం. పవన్ ఎక్కువగా లా అండ్ ఆర్డర్ కోసమే మాట్లాడు తున్నారు. అంతే హెూంమంత్రి పేరును ప్రస్తావించినా పరోక్షంగా సీఎంను విమర్శించారు. సీఎం వ్యక్తి గత నిర్ణయాలు తీసుకున్నప్పటికీ పాలన విషయంలో కేబినెట్ నిర్ణయం మేరకే అమలకు వస్తాయి. మరి కేబినెట్ మంత్రిగా పవన్ కళ్యాణ్ కూడా బాధ్యత వహించాలి. అంటే పవన్ ను పవనే విమర్శించుకోవాలి.

ఏదైనా తమ పార్టీ జనసేనను స్పెషల్ గా ఉండేలా చూస్తున్నారెమో, లేక బీజేపీతో కూడిన రాజకీయ లక్ష్యం ఏమైనా ఉందో? అనుమానం కలుగుతోంది. ఎందుకంటే బీజేపీతో గతంలో టీడీపీ అంటిముట్టనట్లుగానే వ్యవహరించింది. ఇప్పుడు అధికారం కోసం కూటమితో జత కట్టింది కాబట్టి. పవన్ భావజాలం స్పష్టమైపోతోంది. ప్రస్తుతం ఆయన ప్రాధాన్యత కోసం పరితపిస్తున్నారు. దేశానికి తొలి హెూంమంత్రిగా పనిచేసిన సర్దార్ పటేల్ దేశానికి తొలి ప్రధాని అయి ఉంటే ఇండియా మరో విధంగా ఉండేదని ఆర్ఎస్ఎస్ మోహన్ భగవత్ తో పాటు చాలా మంది పలు మార్లు ప్రస్తావించేవారు. మరి పవన్ ఇలానే నేను హెూం అయితే వేరేలా ఉండేదని అంటున్నారంటే బీజేపీ భావజాలానికి ప్రధాన భక్తుడిగా ఉండాలనే లక్ష్యం కనిపిస్తోంది. రెండో కోణం విషయం ఏంటంటే సీఎంను చంపుతామని బెదిరించిన వారిపై చర్యలకు ఎందుకు భయపడుతున్నట్లు? అన్న విషయం పవన్ కల్యాన్ కే కాదు, కూటమి కార్యకర్తల్లోనూ ఉంది. చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వైసీపీ నేతలు, ఇటు పవన్ కల్యాణ్ సామాజికి వర్గానికి చెందిన వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలు పవన్ కల్యాణ్ మరిచిపోలేకపోతున్నారు. అధికారంలోకి వస్తే తమ కష్టానికి సమాధానం వస్తుందని అనుకున్నా రాలేదు.

పవన్ కల్యాణ్ ఏ కోణంలో చూసినా తన ప్రదర్శన తీరు పాలనపై అసహనంగా ఉన్నట్లు నిర్ధారణ అవుతోంది. చాలా సార్లు తమ నిర్ణయాలు చంద్రబాబు పెద్దరికాన్ని బట్టి ప్రదర్శినమవుతాయని చెప్పేశారు. అనుభవం, చంద్రబాబు చాలా నిలిగిపోయారు, చాలా చేయాల్సి ఉందన్న పవన్... ఇప్పుడు మరో టర్న్ తీసుకోవడంలో అంతర్యమేంటి...? సాధ్యమైనంత వరకు చంద్రబాబు కాపాడే ప్రయత్నం చేసినా పవన్ నిలకడ లేని తీరుతో విఫలయత్నమే అవుతోంది. పిల్లలపై ఇప్పటి వరకు జరిగి ఆఘాయిత్యాలు, హత్యాచారాల్లో ఎక్కువగా వైసీపీకి చెందిన బడుగు బలహీన వర్గాల వారే ఎక్కువగా ఉన్నారు. అగ్ర కూలాలకు చెందిన నాయకులను పోలీసులు అసలు తాకలేకపోతున్నారని పవన్ అంటున్నారు. వ్యక్తిగత హననంపై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారనే పవన్ వ్యాఖ్యల కార్యకర్తలు స్వాగతిస్తారు కానీ టార్గెట్ చేసిన వ్యక్తులు మాత్రం అలానే ఉంటారు. ఎందుకంటే వారిపై కూడా వ్యక్తిగత ఆరోపణలు, కక్షలే తప్ప ఇంకేవీ లేవు కాబట్టి.


ఏదైనా పవన్ వ్యవహారిక తీరులో అనుమానాలు వస్తూనే ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతిపక్షంలోని వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంలో లా అండర్ ఆర్డర్ విఫలమయిందని దుమ్మెత్తి పోస్తుంటే సమాధానం చెప్పకుండా అనేక మార్గాల్లో డైవర్ట్ చేసే ప్రయత్నం చేశారు. మొన్న వైసీపీ నేతలకు మంచి సర్కారే కానీ మెతక సర్కార్ కాదంటూ వార్నింగ్ ఇచ్చారు. అంతకు ముందు కల్తీ లడ్డూ, హిందూ ధర్మం, సనాతనం, సెక్యూరజిలం అంటూ హాడావుడి చేశారు. ఇప్పుడేమో మళ్లీ కూటమిలోనే ఉంటూ కూటమినే విమర్శించేలా మరో బాంబు వేస్తున్నారు. ఇక్కడ అధికారం కూటమిదే కానీ ప్రధాన్యత మాత్రం బీజేపీ, జనసేన అన్నట్లుగా పరోక్షంగా చెబుతున్నారు. ఈ విషయంలో మొన్న జనసేన మంత్రులకు బాబు వార్నింగ్ ఇచ్చిన విషయాన్ని కూడా పవన్ సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. అధికార ఉన్న ప్రతిపక్ష నేత పవన్ కల్యాణ్ చెప్పిందీ... ప్రతిపక్షంలోని నేతలు చెప్పిందీ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విఫలమయిందనేదే. మరి కొంతమంది వైసీపీ నేతలు టీడీపీలో, మరికొంత మంది జనసేనలో చేరి కీలకంగా వ్యహరించడమేంటని మరో పక్క సైనికులు జీర్ణించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. గత ప్రభుత్వంలో విమర్శలు చేసిన నేతలు ఇప్పుడు కూటమి పార్టీలోకి చేరాక చర్యలుపై ఏం చేస్తారో అని కూటమి కార్యకర్తలు మాత్రం ఆశాభావంతో ఉన్నారు.

ఏదీ ఏమైనా పవన్ వ్యవహారిక తీరుకు, కూటమి ప్రభుత్వంలోని కుమ్ములాటలకు, పరోక్ష విమర్శలకు రాజకీయ లక్ష్యాలు, కోణాలు సంగతి ఎలా ఉన్నా పవన్ కల్యాణ్ ఆవేశానికి చంద్రబాబు నుంచి ఏం సమాధానం వస్తుందో అని పబ్లిక్ ఎదురుచూస్తుంది..

# దుమ్ము రేపి , సత్తా చాటిన డోనాల్డ్ ట్రంప్!

- అందరి అంచనాలు తలకిందులు చేసిన మహానేత
- ఎలక్టోరల్ కాలేజీ ఓట్ల మార్కును చాలా అలవోకగా దాటిన వైనం
- పలు రికార్డులను తన వశం చేసుకున్న ప్రత్యేక సందర్భం
- 20 ఏళ్ల తర్వాత రిపబ్లికన్లు సాధించిన అపూర్వ ఘనత
- అనితరసాధ్యమైన విజయంతో మచ్చలు చెరిపోతాయా?


- బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ ఇటీవల జరిగిన రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ దుమ్ము రేపారు, విశ్వరూపం చూపారు,తన సత్తా చాటారు. అయితే ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలలో డోనాల్డ్ ట్రంప్ కు డెమొక్రాట్ల అభ్యర్థి,ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ నుంచి గట్టి పోటీ తప్పదని అందరూ భావించిన,హెచ్చరిక చేసిన వాటన్నింటిని పటాపంచలు చేస్తూ డోనాల్డ్ ట్రంప్ అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి వెల్లడైన ఫలితాల్లో విజయానికి అవసరం అయిన 270 ఎలక్టోరల్ కాలేజీ ఓట్ల మార్కును చాలా అలవోకగా దాటేశారు. దీంతో దాదాపు నాలుగేళ్ళ విరామం తరువాత మళ్ళీ రెండోసారి అమెరికా అధ్యక్ష పీఠాన్ని చేజిక్కించుకొని అందరిచేత శెభాష్ అనిపించుకున్నారు. అంతేకాదు గ్రోవర్ క్లీవ్ లాండ్ తర్వాత అమెరికా చరిత్రలో ఈ అసాధారణ ఘనత సాధించిన ఏకైక నేతగా ఈ డోనాల్డ్ ట్రంప్ నిలిచి ఓ సరికొత్త చరిత్రకు స్వీకారం చుట్టారు.అదేమాదిరి రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ ఈ ప్రత్యేక సందర్భంగా పలు రికార్డులను తన వశం చేసుకున్నాడు. అందులో భాగంగా అత్యంత ఎక్కువ వయస్సులో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తిగా కూడా 78 ఏళ్ల ట్రంప్ నిలువడం ఒక గొప్ప విశేషం. అంతేకాకుండా క్రిమినల్ అభియోగాల్లో దోషిగా తేలిన ఏకైక మాజీ అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఓ చెత్త రికార్డును మూటగట్టుకున్నప్పటికి తాజా విజయంతో అలాంటి గడ్డు పరిస్థితుల్లో,కష్ట కాలంలో సైతం అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో నెగ్గిన తొలి నేతగా పెను సంచలనం సృష్టించాడు ఈ డోనాల్డ్ ట్రంప్.అదేమాదిరి పాపులర్ ఓట్లు సైతం తాను గెలుచుకోవడం తన విజయానికి చాలా పరిపూర్ణతను సైతం సమకూర్చుకోగలగడంలో నూటికి నూరుపాళ్ళు విజయం సాధించారు డోనాల్డ్ ట్రంప్.ఇంకా చెప్పుకుంటూ పోతే 2018లో డోనాల్డ్ ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా నెగ్గినప్పుడు ఆయన కంటే ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్ కు 28 లక్షల ఓట్లు అధికంగా రావడం మనందరికి విధితమే. ఈసారి మాత్రం అమెరికా దేశవ్యాప్తంగా పోలైన ఓట్లలో ట్రంప్ ఇప్పటికే కమలా హారిస్ కంటే ఏకంగా 50 లక్షల పై చిలుకు ఓట్ల మెజారిటీ సాధించి 20 ఏళ్ల తర్వాత ఈ అపూర్వ ఘనత సాధించిన రిపబ్లికన్ అధ్యక్షుడిగా నిలిచి సర్వత్రా చాలా విశేష స్థాయిలో అభినందనలు అందుకున్నారు ఈ డోనాల్డ్ ట్రంప్. ఈ అఖండ విజయంతో తనకు మాయని మచ్చను మిగిల్చిన 2020 అధ్యక్ష ఎన్నికల ఓటమి తాలూకు చేదు గుర్తులను, జ్ఞాపకాలను కూడా ఈ అనితరసాధ్యమైన విజయంతో,గెలుపుతో చెరిపేసుకున్నారు, లెక్క సరి చేసుకున్నారు ఈ డోనాల్డ్ ట్రంప్.

ఏదిఏమైన ఈ విజయోత్సవాలలో భాగంగా డోనాల్డ్ ట్రంప్ చేసిన ఉద్వేగపూరిత ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరిలో ఎనలేని ఆశక్తిని రేకెత్తించింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

అందులో భాగంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది ఓ అపూర్వమైన,అత్యంత శక్తివంతమైన ఫలితమని,ఇది అమెరికా చరిత్రలోనే స్వర్ణయుగానికి ఈ చిరస్మరణీయమైన నా విజయం నాంది అని ప్రకటించారు. అంతేకాదు భగవంతుడు ఏదో పెద్ద కారణంతోనే నాకు ప్రాణదానం చేశారని చాలామంది చెప్పింది అక్షర సత్యమని రుజువు చేశాయి ఈ ఎన్నికలు అని ఆయన తన అభిప్రాయాన్ని చాలా నిక్కచ్చిగా వెల్లిబుచ్చారు.ఏమైనా అమెరికా అధ్యక్ష ఎన్నికలలో భాగంగా జరిగిన ప్రచార కార్యక్రమంలో డోనాల్డ్ ట్రంప్ పై జరిగిన హత్యా ప్రయత్నం విశ్వవ్యాప్తంగా ముఖ్యంగా అమెరికా దేశాన్ని ఒక కుదుపు కుదిపింది అనే మాట సత్య దూరం కాదు.అయితే తనపై జరిగిన ఆ హత్యా ప్రయత్నమే డోనాల్డ్ ట్రంప్ పాలిట ఓ గొప్ప వరంగా మారింది ఏమో గాని రెండోసారి రిపబ్లికన్ అభ్యర్థిగా బరిలోకి దిగిన డోనాల్డ్ ట్రంప్ తన ప్రత్యర్థి డెమొక్రాట్ల అభ్యర్థి అయినా కమలా హారిస్ పై ఓ అతి పెద్ద విజయాన్ని తన పేర లిఖించుకున్నారు ఈ డోనాల్డ్ ట్రంప్ గారు.జయ జయహెూ డోనాల్డ్ ట్రంప్!జైహింద్!


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


(నిన్నటి సంచిక తరువాయి)

ఇంగ్లీషు బాష పాఠశాల లో నేర్చుకోకపోయినా - పిల్లలు పాఠాలు చదువుకుంటున్నప్పుడు, ఆంగ్లేయ భాషా కోవిదులు మాట్లాడుతున్నప్పుడు శ్రద్ధగా వినటం వల్ల నాయుడుగారికి ఇంగ్లీష్ బాష చిన్నచిన్నగా చక్కగా మాట్లాడటంతోపాటు ఇతురుల సంభాషణ కూడా అర్థం చేసుకునేవారు. ప్రక్క వాద్యంగా వయోలిన్ వాయించడంలో వారిది ఒక ప్రత్యేక శైలి. దక్షిణాదిన ప్రముఖ గాయకులైన అరియక్కుడి రామానుజ అయ్యంగార్, మహారాజ పురం విశ్వనాథ అయ్యర్, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ ప్రభృతుల పాట కచేరీలకు వయోలిన్ సహకారం అందించి వారిని మరియు రసికులైన శ్రోతలను ఒకేవిధముగా అలరించి మెప్పు పొందారు. ప్రక్కవాద్యపు కచేరీలలో ఒదిగి ఉండే నాయుడుగారు సోలో కచేరీలలో విశ్వరూపం చూపేవారు. దక్షిణాదిన వయోలిన్ తో మొట్టమొదటి సారిగా 1938 లో వెల్లూర్ లో సోలో కచేరీ చేసిన ఘనత నాయుడుగారిదే. గొప్ప వ్యక్తిత్వం, మనోధర్మం, విశిష్ట శైలిగల ఆయన వయోలిన్ వాదన ప్రదర్శనకు ప్రక్కవాద్యంలో అవకాశం చాలా తక్కువ కనుక తమ ఊహలను, కల్పనలను స్వేచ్ఛగా, విస్తారంగా, విస్మయావహంగా శ్రోతలకు వినిపించటానికి ఆయన స్వతంత్ర సోలో కచేరీలు ఎక్కువగా జరిపేవారు. దక్షిణదేశపు గాయకులందరూ నాయుడుగారి వయోలిన్ ప్రక్కవాద్యమునకు మురిసిపోతే వయోలిన్ విద్వాంసులు వీరి సోలో కచేరీలు విని స్వయంగా జోహారులర్పించేవారు. దక్షిణాదిన ప్రఖ్యాత వయోలిన్ విద్వాంసుడు, ట్రావెంకోర్ ఆస్థాన విద్వాంసులు కుంభకోణం రాజమాణిక్యం పిళ్ళై ఒకసారి నాయుడుగారి సోలో కచేరీ ఆసాంతం విని చివరలో అయనను కలిసి చేతులు జోడించి ‘అయ్యా మేము పొట్టకొరకు వయోలిన్ వాయించుకుంటున్నాము మరి మీరు సంగీతం కొరకు వాయిస్తున్నారు’ అని ప్రశంసించారు. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారు మదరాసులో నాయుడుగారి వయోలిన్ వాదన విని అయన ఏ సంగతి వాయించినా, ఎంత మృదువుగా, ఎంత ఘనంగా కమాను తీడినా నాదమునందు స్నిగ్ధత, గాంభీర్యము కొంచమైనను చెదరినదన్నమాట ఒక్కసారైనను మా అనుభూతికి రాలేదన్నారు. భైరవి వంటి ఘనరాగాలు అయన ప్రస్తారం చేసినప్పుడు మంద్రంలో నాదపుష్టి మేఘపు ఉరుమును, అతితారంలో వారు చూపే కొన్ని ద్రుతప్రక్రియలు మెరుపును స్ఫురింపచేసేవి. కమాను తేల్చి రాగప్రస్తారం చేసేవారాయన. రెండు తీగలమీద ఒకేపర్యాయం వ్రేలువేసి కమానును ద్రుతంగా త్రిప్పుచు కొన్ని నాదాలు సృష్టించడంలో, ఇంకా ఇటువంటి ప్రక్రియలలో ఆయనకు ఆయనే సాటి. శుభపంతువరాళి వంటి రాగం వాయిస్తే శ్రోత తప్పనిసరిగా కంటి వెంట భాష్పాలు రాల్చవలసిందే. దృఢసంకల్పంతో, ఏకాగ్ర దృష్టితో బహిరంగమైన చేష్టలేమీ లేక ఫిడేలే తామై, తామై ఫిడేలయ్యి నాదామృత సొగసులు కురిపించిన “ఫిడేలు నాయుడుగారు” జనం హృదయాలలోనేగాక నాలుకపై నాట్యమాడడం సహజం. కర్ణాటక సంగీతముతో పాటు హిందుస్తానీ సంగీతమందు కూడా నాయుడుగారికి అభిలాష ఎక్కువగా ఉండటంతో ఆ రోజులలో ప్రముఖ హిందుస్తానీ గాయకులు ‘ఫయాజ్ ఖాన్’, ‘బడే గులామ్ అలీఖాన్’ లాంటి వారి సంగీత కార్యక్రమాలు రేడియోలో విని ఆనందించేవారు.

నాయుడుగారు ప్రఖ్యాత సంగీతసభలలో, పరిషత్తులలో వారి అమూల్యమైన సందేశములను ప్రసంగముల ద్వారా శ్రోతలకు అందజేసేవారు. ఒకసారి మద్రాసు సంగీత సమావేశం అధ్యక్ష ప్రసంగంలో కర్ణాటక సంగీత ప్రత్యేకత గురించి వారు ప్రస్తావిస్తూ - కర్ణాటక సంగీతం పాశ్చాత్య సంగీతం కంటే విభిన్నమైనదని, ఒక లక్ష్యం కలిగినదని, ఒక ఉద్రేకాన్ని రగిలించడం కోసమో, పాపను నిద్రపుచ్చడానికో, మహారాజును రంజింపచేసి కానుకలు పొందుటకో కాదని - మానవుని ఆత్మకు బంధవిముక్తి కలుగచేసి సంసార కారాగార లోహ ప్రతిబంధకాలను తొలగించే ఒక అద్భుత శక్తి సంగీతానికి ఉన్నదని, సంగీతం ఒక నాద బ్రహ్మోపాసన, ఒక యోగాభ్యాసమని, కర్ణాటక సంగీత విద్వాంసులు ఈ యోగసాధన ద్వారా ముక్తిపొందిన మహాయోగులని అని ప్రశంసించారు.

# ‘వాయులీన వైతాళికుడు’ శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు


యనమండ్ర వేంకట కృష్ణయ్య
9849986679


రవివర్మ పెయింటింగ్ చిత్రములు చూడగానే మనసు ఎంత ఆనందముగా పరవశిస్తుందో వారి వయోలిన్ వాదనము విన్నవారు కూడా అంతే రసానుభూతిని పొందేవారని అని ఆరోజులలో పెద్దలు చెప్పుకునేవారు. శాస్త్రీయ సంగీతమే కాకుండా జానపద గీతాలు, లాలి పాటలు, స్త్రీల పాటలు కూడా నాయుడుగారు కచేరీలలో వాయించి సంగీతములో విభేదాలు ఉండకూడదని రుజువు చేసారు. ఎంకి పాటలు, మేలుకొలుపు పాటలు, ఓరోరి బండివాడ లాంటివి మరియు జంతువుల అరుపులు, పక్షుల కూతలు మొదలైనవి, యూరోపియన్ ట్యూన్స్ వాయించి అన్ని వర్గముల శ్రోతలకు ఆనందానుభూతిని కలిగించేవారు. కమానుతో కమనీయ గానాలూ కల్పించే ఫిడేలు విద్వాంసులు ఎందరు ఆంధ్రదేశంలో ఉన్నా నాయుడుగారు ఫిడేలు చేతబట్టగానే ఒక స్వప్న జగత్తు ద్వారాలు గభాలున తెరచినట్లు ఉండేది. వారు మంచి చమత్కారి కూడా. గారడీకి కూడాలేని అద్భుతశక్తులు సంగీత గానానికి ఉంటాయని మన విశ్వాసం. వారు ఒకసారి ‘గంట్యాడ’ లో కచేరీ చేస్తుంటే రెండు పాములు వచ్చి వయోలిన్ వాదన విన్నాయని చెప్పుకునేవారు. దానికి నాయుడుగారు ‘ఆ ప్రదేశం అటువంటిది. నేను కాదు, ఎవరు వాయించినా వస్తాయన్నారు’. మరొక చోట వారు దీపకరాగం వాయిస్తే గుడ్డలు అంటుకున్నవట. అది తమ వాదన ప్రభావంవల్ల కాదని, శ్రోత పరధ్యానంగా బీడీ కాల్చడంవల్ల కాకతాళీయంగా జరిగి ఉండవచ్చని అంటారు నాయుడుగారు. చమత్కారంగా మాట్లాడుతూ మధ్య మధ్య చుట్టపొగ సుతారంగా పీలుస్తూ చూడవచ్చినవారిని పాటలతోనే కాక మాటలతో కూడా ముగ్ధుల్ని చేసే శక్తి నాయుడుగారిలో ఉంది అనేవారు

సుమారు 1944 ప్రాంతంలో రాజమహేంద్రవరంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి గారికి సన్మానం జరిగినప్పుడు నాయుడుగారు ఫిడేలు వాయించారు. తమ వాయులీనంలో లీనమైన శ్రోతలనుద్దేశించి నాయుడుగారు ‘నేను విద్యాధికుడిని కాను, ధనాధికుడిని కాను, నాకేమీ లేదు - ఉన్నదల్లా ఈ కర్ర ముక్క ఒక్కటే. దీని ఆధారంతోనే ఈ భవజలనిధిని ఈదడానికి ప్రయత్నిస్తున్నాను’ అని అన్నారు. అంతటి ప్రతిభాశాలిలోని ఈ సహజవినమ్రత శ్రోతలను కంటతడి పెట్టించింది. నాయుడుగారి మనస్తత్వం చాలా సున్నితమైనది. శిష్యులు ఎవరికైనా సంగీతం రాకపోతే నీకు రాదు అని వారి ముందు చెప్పేవారు కాదు. ఎందుకంటే వాళ్ళ మనస్సు నొచ్చుకోవచ్చు కాబట్టి. అన్నివర్ణముల వారికి సంగీత విద్య నేర్పేవారు. ఎవరికైనా సంగీతం సరిగ్గా అబ్బకపోతే వారు అటువంటి శిష్యులకు డబ్బులు ఇచ్చి స్వగ్రామం వెళ్లి వ్యాపారం చేసుకోమని సలహా ఇచ్చేవారు. శిష్యులను సొంత కుటుంబ సభ్యులుగా చూసుకునే వారు. వీరు విజయనగరం కళాశాలలో పనిచేస్తున్నప్పుడు ఎంతోమందికి చక్కటి గాత్ర సంగీతాన్ని, వయోలిన్ వాద్యాన్ని నేర్పి వారిని గొప్ప విద్వాంసులుగా తీర్చిదిద్దారు. వారి శిష్య వర్గమంతా వారి వంశంవారే అనిపించేటంతటి విద్యాదాత వారు. వీరి శిష్యులు అనేకులు ఉన్నప్పటికీ .. సర్వశ్రీ శ్రీపాద పినాకపాణి, నూకల చిన సత్యనారాయణ, అన్నగారి కుమారుడు ద్వారం నరసింగరావునాయుడు, మారెళ్ళ కేశవరావు, ఘంటసాల వెంకటేశ్వరరావు, పి. సుశీల, రాధా నారాయణన్, టి. ఎమ్. పట్నాయక్, కృష్ణ అయ్యంగార్, భుబనేశ్వర్ మిశ్ర ముఖ్యులు. వీరి కుమారుడు భావనారాయణరావు , కుమార్తె మంగతాయారు, మనుమరాలు ద్వారం లక్ష్మి, మనుమడు ద్వారం త్యాగరాజ్ కూడా విద్వాంసులే. కవీశ్వరులు, సాహితీ ప్రియులు



( శ్రీ ద్వారం వెంకట స్వామినాయుడు గారి 131వ జయంతి సందర్భంగా)

నాయుడుగారిని స్తుతిస్తూ పద్యాలు వ్రాసారు. విశ్వనాథ సత్యనారాయణగారు ‘ఈ వాయులీన సాహిత్య మాధుర్యముల్ .. దేవతాస్త్రీ కంఠదీప్తరావమ్ములో, పారిజాతామోదభావమ్ములో, సురనదీ జీవమ్ములో .....’ అని ప్రశంసించగాబీ గుంటూరు శేషేంద్రశర్మ ‘ఒక గంధర్వుడు బంధముక్తుడయి నీలోన్మీలితాకస వీధికి ఏగెన్ ...’ అనిబీ కవి మరియు నాయుడుగారి సన్నిహితులైన శ్రీరంగం నారాయణబాబు ‘నాయుడుగారు! మీ వ్రేళ్ళు ఘనరాగ పంచకం, మీ శరీరమాకాశం, మీ హస్తం హరివిల్లు, చిత్రచిత్ర వర్ణాలు శ్రీవారి వ్రేళ్ళు’ అనిబీ వ్యాసకర్త, కథకుడు శ్రీరమణ - అయన అసాధారణ ప్రజ్ఞావంతుడని, అనితరసాధ్యమైన సాధనతో వాయులీనన్ని పూర్తిగా లొంగదీసుకుని - గుండెలకు హత్తుకొని - గుప్పెళ్ళతో వశపరుచుకొని - తనలో లీనం చేసుకున్న సిద్ధుడని, రాగప్రస్తారాన్ని బట్టి మొహమాలీ వస్త్రం మీద ముత్యాలు జారినంత మృదువుగా చేతితో వయోలిన్ వాద్యాన్ని పలికించేవారని’బీ సాహితీ ప్రియులు మోదుగుల రవికృష్ణ నాయుడుగారి నాదం వింటుంటే ‘ఆ ఒడ్డునుండి ఈ ఒడ్డువరకు ఒరుసుకొని విస్తారజలరాశితో, నిస్తారంగా నిశ్చల గంభీరగమనంతో ఉరవడి లేకుండా సాగిపోయే నదీమతల్లి కళ్ళముందు సాక్షాత్కరిస్తుంది’ అని అభివర్ణించారు. నాలుగు తీగల్ని ఆనీ ఆనని చూపులతో కదలిస్తే : నాలుగు యుగాల సాగిన తపస్సు : నాలుగు దిక్కులా ఆవహించిన మంద్రనాదావం-ఇనమై ధ్వనించింది’ అని అంటారు భూసురపల్లి వెంకటేశ్వర్లు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ నాయుడుగారి వయోలిన్ వాదనము విని అనుభూతిని పొందారు. సరోజినీదేవి నాయుడు కూడా వారి పాశ్చాత్యపు ట్యూన్స్ విని ఆనందించారు. వయోలిన్ వాద్యములో ప్రపంచ విఖ్యాతిపొందిన యహూదీ మెనూహిన్ నాయుడుగారి వాయిద్యాన్ని ప్రత్యక్షంగా విని ప్రశంసించారు పాశ్చాత్య సంగీత స్వరకర్త అలన్ హెూవనెస్, నాయుడుగారు వయోలిన్ వాయిస్తూ ఉంటే తాను పియానో పైన అనుసరించి అభినందించాడు.నాయుడుగారి వైదుష్యం తలచుకున్నప్పుడల్లా మనకు అన్నమయ్య పదాలు ‘ఏమని పొగడవచ్చు నీతని ప్రభావము .. అనంత సూర్యతేజుఁడట కాంతి చెప్పనంత .. దనుజాంతకుండట ప్రతాపమెంత ...’ స్ఫురణకు వస్తాయి. ఆంధ్రావనికి అఖండకీర్తిని ఆర్జించి వాయులీన వాద్యంలో హిమాలయ శిఖరమనిపించుకున్న పుంభావ సరస్వతి నాయుడుగారు. దాక్షిణాత్యుల జోహారులతో పాటు సుమారు అయిదు దశాబ్దాల సంగీత ప్రస్థానంలో అయన అందుకోని బిరుదులూ, సన్మానాలు లేవేమో. మైసూరు, తిరువాన్కూరు మహారాజులు వారిని రాజ లాంఛనాలతో సత్కరించారు. ప్రఖ్యాత వయోలిన్ విద్వాన్ మైసూరు చౌడయ్య నాయుడుగారిని ఇంటికి ఆహ్వానించి ఘన సత్కారంతో పాటుగా ఒక సప్త తంత్రుల వయోలిన్ బహూకరించి వారి ప్రతిభను కొనియాడారు. విశాఖపట్నం పురజనులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి ద్వారా అపురూపమైన ఒక రోత్ వయోలిన్, ఒక వజ్రపుటుంగరంతో ఘనంగా సన్మానించారు. రాజా విక్రమదేవవర్మ వారిచే స్వర్ణపతకం, జయపురం మహారాజ మరియు సరస్వతి గానసభ (కాకినాడ) వారిచే స్వర్ణఘంటా కంకణములుబీ మద్రాస్ మ్యూజిక్ అకాడమీ వారిచే ‘సంగీత కళానిధి’, మైసూరు దర్బారులో సువర్ణ రాజముద్రికతో ‘సంగీత రత్నాకర’, విజయనగరం రాజావారిచే ‘గాంధర్వ విద్యాభూషణ’, ఆంధ్ర సారస్వత పరిషత్ వారిచే ‘గానకళా విశారద’, ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిచే ‘కళాప్రపూర్ణ’ ఇత్యాది బిరుదులుబీ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వారి ‘డాక్టర్ ఆఫ్ లెటర్స్’ పట్టా, కర్ణాటక బాణీ వాద్యసంగీతంలో ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్రపతి అవార్డు వారికి లభించాయి. ఇన్ని సత్కారాలు పొందటానికి వారి అకుంఠిత దీక్షే ప్రధాన కారణం. భారత ప్రభుత్వం వారు పద్మశ్రీ పురస్కారం ఇవ్వటంతో పాటు నాయుడుగారి శతజయంతి సందర్భంగా పోస్టల్ స్టాంపు విడుదలచేసి వారిని గౌరవించింది.

ఆంధ్ర, తమిళ, కన్నడ సంగీత ప్రియులను ఒక్కటిగా కలిపిన కర్ణాటక సంగీతములాగ కన్నడనాడులో పుట్టి, తెలుగునాట మనుగడ గడిపి, తమిళనాడులో స్థిరపడి సుమారు అర్ధశతాబ్ది పాటు సంగీతప్రియులకు వయోలిన్ వాదనలో వరప్రసాదిత నిపుణతో, అందచందాల పరిశీలనతో అపాకృతం, అనిర్వచనీయం అయిన ఆత్మానందం చేకూర్చి అనేకానేక బిరుదులూ, అఖండ సన్మానాలు పొందిన నాయుడుగారు 1964 నవంబర్ 25వ తేదీన తుది శ్వాస వీడి వైకుంఠనాధుని ఒడికి చేరుకున్న .. సంగీతప్రియ హృదయాలలో సదా చిరస్మరణీయుడు. పాశ్చాత్యులు వెళ్ళిపోయినా వారి వాయిద్యాన్ని మన సొంతము చేసిన ఫిడేలు నాయుడుగారు మరువలేని మరపురాని మధురమైన మహామనీషి. ఇటువంటి మహెూన్నత వ్యక్తికి జాతి ఏమిస్తే ఋణం తీర్చుకోగలదు .. ‘అన్నామయ్య మీకు సాష్టాంగ వందములు .. అందుకోవయ్య ఓ వెంకటస్వామీ’ అని ఘనంగా నివాళులు అర్పించుట ముదావహం! అనితరసాధ్యమైన, అపురూపమైన వయోలిన్ బాణీని సృష్టించి, పండిత పామర రసికులను మహదానందపరిచిన వెంకటస్వామినాయుడు వంటి వయోలిన్ విద్వాంసుని మరొకరిని బ్రహ్మదేవుడు సృష్టించగలడా అనేది సందేహాత్మకమే! స్వప్నసీమల కవాటాలు కమానుతో తెరిపించిన నాయుడుగారు స్వర్గసీమ ద్వారాలు తెరిపించుకుని గానసరస్వతిలో లీనమై అక్కడ ఏ రాగాలు వినిపిస్తున్నారో .. ఏ భోగాలు అనుభవిస్తున్నారో..........

# భారత్‌పై పుతిన్ మరోసారి ప్రశంసలు

మాస్కో : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌పై మరోసారి ప్రశంసలు కురిపించారు. తమ దేశానికి భారత్ సహజ భాగస్వామి అని పేర్కొన్నారు. భారత్- రష్యా ల మధ్య సంబంధాలు అన్నివిధాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈమేరకు సోచిలోని వాల్డాయ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వ్యాఖ్యానించినట్లు అక్కడి అధికారిక వార్తాసంస్థలు వెల్లడించాయి. 'భారత్ ఓ గొప్ప దేశం. ఆ దేశంతో మా సంబంధాలను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం. పెద్ద ఆర్థికవ్యవస్థలతో ఆర్థికవృద్ధిలో అగ్రగామిగా ఉంది. ఏడాదికి 7.4 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తుంది. మా సంబంధాలు ఎక్కడ, ఎంత వేగంగా అభివృద్ధి చెందుతాయనేది నేటి వాస్తవాలపై ఆధారపడి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా వృద్ధి చెందడంతో పాటు ప్రాచీన సంస్కృతికి నిలయమైన భారత్‌కు ప్రపంచంలోని అగ్రరాజ్యాల జాబితాలో చేర్చడానికి అర్హత ఉంది. భద్రత, రక్షణరంగాలలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఏడాదికి ఇరుదేశాల మధ్య వాణిజ్యం 60 బిలియన్ డాలర్లుగా ఉంది' అని పుతిన్ పేర్కొన్నారు. ఇక, ఇరుదేశాల మధ్య ఉమ్మడి సహకారానికి బ్రహ్మోస్‌ను ఉదాహరణగా పేర్కొన్నారు. ఇది భారత్- రష్యాల మధ్య విశ్వాసానికి, భవిష్యత్తులో భాగస్వామ్యానికి సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి కరెన్సీని సృష్టించే లక్ష్యాలు లేవని వెల్లడించారు. ఈసందర్భంగా భారతదేశానికి స్వాతంత్ర్యం ఆవిర్భవించడంలో సోవియెట్ యూనియన్ పాత్రను పుతిన్ గుర్తుచేసుకున్నారు. ఇటీవల జరిగినబ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో భారత ఆర్థికవృద్ధి విజయవంతంగా ముందుకెళ్తుందంటూ ప్రశంసించారు.



# ఆర్టికల్ 370 రద్దు కుదరదు

● కాంగ్రెస్ పార్టీ కులాల మధ్య చిచ్చు పెడుతోంది ● డ్రైవర్ సీటు కోసం అ'గాడీ'లో కొట్లాటలు ● బ్రేకులు, చక్రాలులేని మహా వికాస్ అ'గాడీ'. ● మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

ముంబయి: తానుండగా జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ కుదరదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధూలేలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రైవర్ సీటు కోసం మహా వికాస్ అ'గాడీ నేతలు పోట్లాడుకుంటున్నారని ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రతిపక్ష కూటమిలో ముఖ్యమంత్రి ఎవరు అవుతారనే విషయంపై అంతర్గత పోరు జరుగుతోందని విమర్శించారు. మహాయుతి అధికారంలో కొనసాగితేనే రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అయితే.. దానికి విరుద్ధంగా కొందరు మాత్రం ప్రజలను లూటీ చేసేందుకే రాజకీయాల్లో ఉంటారని.. రాష్ట్ర అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తారని దుయ్యబట్టారు. భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి మాత్రమే రాష్ట్రంలో సుపరిపాలనను అందించగలదని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ప్రజలను ఏది అడిగినా హృదయపూర్వకంగా ఇచ్చేస్తారని వ్యాఖ్యానించారు. ప్రజల్లో విష బీజాలు నాటి దేశంలో ఉన్న గిరిజన వర్గాలను విభజించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. వారంతా ఐక్యంగా ఉన్నంతకాలం బలంగా ఉంటారని.. ఏ శక్తీ వారిని అడ్డుకోలేదని అన్నారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో జరుగుతున్న గందరగోళాన్ని మోదీ ప్రస్తావిస్తూ ఇండియా కూటమి అక్కడ అధికారంలోకి వచ్చిన వెంటనే కశ్మీర్‌పై వారి కుట్రను ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370ని పునరుద్ధరించడానికి శాసనసభలో తీర్మానాన్ని ఆమోదించారని.. అది ఎప్పటికీ జరగని పని అని మోదీ పునరుద్ఘాటించారు.





# జస్టిస్ చంద్రచూడ్‌కు సుప్రీం ధర్మాసనం వీడ్కోలు

● ఈనెల 10న పదవీ విరమణ చేయనున్నజస్టిస్ చంద్రచూడ్ ● శని, ఆదివారాల్లో సెలవు కాకవడంతో శుక్రవారమే చివరి పనిదినం ● కొత్త చీఫ్ జస్టిస్ గా నియమితులలైన జస్టిస్ సంజీవ్ ఖన్నా ● ఈనెల 11న జస్టిస్ ఖన్నా ప్రమాణ స్వీకారం

ఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శనివారం నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు. మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

**జస్టిస్ డీవై చంద్రచూడ్ కీలక తీర్పులివే:** భారత ప్రధాన న్యాయమూర్తిగా రెండేళ్ల పాటు సేవలందించిన జస్టిస్ డీవై చంద్రచూడ్.. అనేక కీలక కేసుల్లో తీర్పులు వెలువరించారు. చివరి రోజు అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనార్టీ హోదా కల్పించే కేసులో తీర్పు వెలువరించిన డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం.. మైనార్టీ హోదా ఉండాలా?వద్దా అన్న అంశాన్ని తేల్చేందుకు కొత్త బెంచ్‌కు బదిలీ చేస్తున్నట్లు 4:3 మెజార్టీతో తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ వెలువరించిన కొన్ని కీలక తీర్పులను పరిశీలిస్తే..

**ఎలక్టోరల్ బాండ్స్:** రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది.

**ప్రైవేటు ఆస్తుల స్వాధీనం:** ప్రైవేటు ఆస్తులను ప్రభుత్వాలు స్వాధీనం చేసుకొనే విషయంలో సుప్రీంకోర్టు ఇటీవల చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. ప్రైవేటు వ్యక్తుల యాజమాన్యంలోని ఆస్తులన్నీ సమాజ ఉమ్మడి వనరులు కాబోవని.. ప్రజల ఉమ్మడి ప్రయోజనాల కోసం ప్రభుత్వాలు వాటిని ఏకపక్షంగా పంపిణీ చేయజాలవని స్పష్టం చేసింది. అయితే, కొన్నింటిలో మాత్రం మినహాయింపు ఉంటుందని 7:2 మెజారిటీతో వెలువడిన తీర్పులో పేర్కొంది.

**ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమే:** జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించేలా రాజ్యాంగంలోని 'ఆర్టికల్ 370' రద్దు రాజ్యాంగబద్ధమేనని సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ అంశంపై పిటిషనర్ల వాదనను తోసిపుచ్చిన రాజ్యాంగ ధర్మాసనం.. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది.

**'స్వలింగ' వివాహాల చట్టబద్ధతకు 'నో':** స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించే అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చుతూ సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం నాలుగు వేర్వేరు తీర్పులను ఇచ్చింది. కమ్యూనిటీకి చెందిన వ్యక్తుల వివాహానికి సమానత్వ హక్కులు ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ.. వారు సహజీవనంలో ఉండొచ్చని తెలిపింది. అంతేగాక, స్వలింగ సంపర్క జంటలపై ఎలాంటి వివక్ష చూపించొద్దని, వారి హక్కులను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

**జైళ్లలో కుల వివక్ష:** జైళ్లలో ఖైదీల మధ్య కులవివక్ష చూపడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఖైదీలతో ఆయా రాష్ట్రాలు ప్రవర్తిస్తున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. కారాగారంలో కులం ఆధారంగా వివక్ష, పని విభజన ఉందంటూ ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం..కులవివక్ష చూపడం సరికాదని పేర్కొంది.

**సెక్షన్ 6ఎ:** పౌరసత్వ చట్టం-1955లోని సెక్షన్ 6ఎ రాజ్యాంగ బద్ధతను సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం 4:1 మెజార్టీతో తీర్పును వెలువరించింది.

**మదర్సాలు చట్టబద్ధమే:** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఏర్పాటైన 16వేలకు పైగా మదర్సా బడులు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ పాఠశాలలు లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. దీంతో యూపీలోని మదర్సాలలో చదువుకునే లక్షల మంది విద్యార్థులకు ఊరట లభించింది.

# ఇజ్రాయెల్ పౌరులపై దాడి

**రెస్క్యూ విమానాలను పంపిన నెతన్యాహు**



ఆమ్ స్టర్ డామ్: నెదర్‌ల్యాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డామ్‌లో ఇజ్రాయెల్ పౌరులపై పాలస్తీనా పౌరులు దాడులకు పాల్పడ్డారు. ఆమ్‌స్టర్‌డామ్ వేదికగా జరిగిన ఐరోపా ఫుట్‌బాల్ మ్యాచ్‌లో ఇజ్రాయెల్, నెదర్లాండ్స్ జట్లు పాల్గొన్నాయి. మ్యాచ్‌కు ముందు ఇజ్రాయెల్ అభిమానులకు, పాలస్తీనా మద్దతుదారులకు ఘర్షణ నెలకొంది. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా ఘర్షణ చెలరేగడంతో 10 మంది ఇజ్రాయెల్ పౌరులు తీవ్రంగా గాయపడ్డారని.. ఇద్దరు కనిపించకుండా పోయారని ఆ దేశ విదేంశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇజ్రాయెల్ పౌరులు బహిరంగ ప్రదేశాల్లోకి రాకూడదని సూచించింది. వారు విమానాశ్రయానికి సురక్షితంగా చేరుకోవడానికి సహాయం చేయాలని డచ్ ప్రభుత్వాన్ని కోరింది. "వందలాది మంది అజ్రాయెల్ జట్టు మద్దతుదారులు ఆమ్‌స్టర్‌డామ్‌కు వచ్చారు. ఘటనకు ముందు ప్రధాన కూడళ్లలో ఇజ్రాయెల్ జెండాలను ఊపుతూ, పాలస్తీనా జెండాలను తీసివేశారు. జాత్యహంకార గీతాలు ఆలపించారు. దాంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు సుమారు 600 మంది పోలీసులను మోహరించాం. 62 మంది నిరసనకారులను అదుపులోకి తీసుకున్నాం" అని అధికారులు వెల్లడించారు. ఇజ్రాయెల్ పౌరులపై జరిగిన దాడిని అ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై అక్కడి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితుల కోసం రెండు రెస్క్యూ విమానాలను వెంటనే అక్కడికి పంపాలని అధికారులను ఆదేశించారు. గత ఏడాది ఇజ్రాయెల్‌లోని ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌లో హమాస్ ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో మొదలైన ఈ మారణహోమం.. ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. హమాస్ జరిపిన తొలిదాడిలో సుమారు 1400 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 250 మందికిపైగా సామాన్య ప్రజలను హమాస్ ఉగ్రవాదులు బందీలుగా తీసుకెళ్లిపోయారు. ఈ యుద్ధం దాదాపు కొలిక్కి వచ్చిందన్న సమయంలో హెజ్‌బొల్లా విరుచుకుపడటం, దానికి మద్దతుగా ఇరాన్ ప్రత్యక్ష దాడులు చేయడంతో ఇజ్రాయెల్ ప్రతిదాడులకు పాల్పడుతోంది. ఓ వైపు కాల్పుల విరమణ ప్రయత్నాలు జరిగినా.. దాడుల తీవ్రత ఏమాత్రం తగ్గలేదు. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలోని సుమారు 40వేల మందికి పైగా పౌరులు మృతి చెందినట్లు గణాంకాలు చెబుతున్నాయి.


## ఊపిరి ఉన్నంత వరకు...

# క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతా

● నా వయసు ఇప్పుడు 92 ● ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకూ పోరాడతా ● నిఖిల్ కుమారస్వామి గెలిచిన తర్వాత ఇంట్లో నిద్రపోతా అనుకోవద్దు ● తుదిశ్వాస విడిచే వరకు రాజకీయాల్లో పోరాడుతూనే ఉంటా ● మాజీ ప్రధాని దేవెగౌడ

బెంగళూరు: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకూ విశ్రాంతి తీసుకోనని మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత దేవెగౌడ పేర్కొన్నారు. తన తుది శ్వాస వరకూ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉంటానని ఉద్ఘాటించారు. చన్నపట్న అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు."నా వయసు 92. ఈ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకూ పోరాడతా. నిఖిల్ కుమారస్వామి గెలిచిన తర్వాత నేను ఇంట్లో నిద్రపోతా అనుకోవద్దు. చివరి శ్వాస విడిచేవరకు రాజకీయాల్లో పోరాడుతూనే ఉంటా. రాజకీయాల నుంచి వైదొలగుతానని నేనెన్నడూ చెప్పలేదు. నా 62 ఏళ్ల జీవితంలో ఇటువంటి ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదు. ఈ రాష్ట్రాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం నా పరిమితికి మించి ప్రయత్నిస్తా" అని దేవెగౌడ పేర్కొన్నారు. చన్నపట్న అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న మనవడు నిఖిల్ కుమారస్వామి తరఫున ప్రచారం నిర్వహించిన మాజీ ప్రధాని.. ఇది ప్రచారం మాత్రమే కాదని, రాజకీయ యుద్ధంలో భాగస్వామ్యమయ్యానని అన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పై నిప్పులు చెరిగారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ధనబలం ఉపయోగించి తన కుమారుడు కుమారస్వామిని ఓడించాలని ప్రయత్నించారని ఆరోపించారు. మాజీ ప్రధాని వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందిస్తూ.. "కుమారస్వామి మాజీ సీఎం, మాజీ ప్రధాని కుమారుడు. కానీ, నేను మాత్రం రైతు కుమారుడిని. నాకు, కుమారస్వామికి మధ్య పోలిక ఉండదు" అని అన్నారు.





# హిమాచల్ రాజకీయాల్లో సమోసా చిచ్చు

● రాష్ట్రాన్ని కుదిపేస్తున్న అక్టోబర్ 21నాటి ఘటన ● సీఐడీ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం ● ప్రముఖ హోటల్ నుంచి తెప్పించిన సమోసాలు మాయం ● విచారణకు ఆదేశించినట్లు మీడియా కథనాలు ● స్పందించిన సీఎం

షిమ్లా: హిమాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు సమోసా పేరు బాగా వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలకు ఇది కారణమైంది. దీంతో ఈ వివాదంపై స్వయంగా సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు స్పందించాల్సిన పరిస్థితి తలెత్తింది. అక్టోబర్ 21న జరిగిన ఘటన రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. అది. ఆ రోజు ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు సీఐడీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ జరిగిన కార్యక్రమం కోసం ప్రముఖ హోటల్ నుంచి సమోసాలు తెప్పించారని, అయితే వాటిని సెక్యూరిటీ స్టాఫ్ ఆరగించారని వార్తలు వచ్చాయి. సీఎం వద్దకు చేరాల్సిన అవి ఎవరి వల్ల మధ్యలో మిస్ అయ్యాయో గుర్తించేందుకు సీఐడీ విచారణకు ఆదేశించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో ప్రతిపక్ష భాజపా నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇదంతా హాస్యాస్పదమైన వ్యవహారమని దుయ్యబట్టింది. వాటిని ఇతరులు తింటే ఏమవుతుందని ప్రశ్నించింది. "సీఎం తినాల్సిన సమోసాలను తీసుకెళ్లిందెవరు..? సీఐడీ తేల్చనుంది..?" అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఈ వ్యవహారం రాజకీయంగా దుమారం రేపుతుండటంతో సుఖు స్పందించారు. "అసలు ఇలాంటిది ఏమీ లేదు. సీఐడీ విచారణ జరుపుతున్న అంశం వేరు. మీరు మాత్రం సమోసా ప్రచారం నడుపుతున్నారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోపక్క సీఐడీ కూడా స్పందించింది. "ఇదంతా సీఐడీ అంతర్గత వ్యవహారం. దీనిని రాజకీయం చేయొద్దు. ముఖ్యమంత్రి సమోసాలు తినరు. మేం ఎవరికీ నోటీసులు ఇవ్వలేదు. అసలు ఏం జరిగిందో తెలుసుకోవాలని ఆదేశించాం. ఈ విషయంతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. ఈ సమాచారం ఎలా లీక్ అయిందో తెలుసుకుంటాం" అని సీఐడీ డీజీ సంజీవ్ రంజన్ మీడియాతో మాట్లాడారు.

# క్షీణించిన సునీత ఆరోగ్యం?

**స్పందించి క్లారిటీ ఇచ్చిన నాసా**



ఫ్లోరిడా: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న భారతీయ అమెరికన్ ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్ ఆరోగ్యంపై ఇటీవలే ఆందోళన వ్యక్తమైన విషయం తెలిసిందే. ఐఎస్-ఎస్‌లో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్లుగా, నీరసంగా ఉన్నట్లు ఓ ఫొటో ఇటీవలే బయటకు వచ్చింది. దీంతో ఆమె తీవ్ర పోషకార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లనే ఆమె బలహీనంగా కనిపిస్తున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో సునీతా విలియమ్స్ ఆరోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం అయింది. ఈ వార్తలపై నాసా తాజాగా స్పందించింది. ఆస్ట్రోనాట్ ఆరోగ్య పరిస్థితిపై క్లారిటీ ఇచ్చింది. సునీతా విలియమ్స్ సహా అంతరిక్ష కేంద్రంలో ఉన్న వ్యోమగాములంతా పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని తెలిపింది. వ్యోమగాములకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు జరుగుతాయని, ఫ్లైట్ సర్జన్లు పర్యవేక్షిస్తారని వెల్లడించింది. భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్, బుష్ విల్మోర్ ఈ ఏడాది జూన్ 5న బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో ఐఎస్ఎస్‌కి వెళ్లారు. ఆ తర్వాత స్టార్‌లైనర్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దాంతో ఇద్దరు ఆస్ట్రోనాట్స్ తిరి భూమికిపైకి చేరుకోవడంలో ఆలస్యమైంది. ఇద్దరు వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా ఏర్పాట్లు చేసింది. ఫిబ్రవరి 2025లో తిరిగి భూమికి తీసుకురానున్నట్లు పేర్కొంది. ఇందు కోసం స్పేస్ ఎక్స్‌కు చెందిన కార్గో వెర్షన్‌ని ప్రయోగించింది. స్పేస్‌ఎక్స్ నాసా 31వ కమర్షియల్ రీసప్లై సర్వీసెస్ మిషన్‌గా పిలుస్తారు. ఈ రీసప్లై సర్వీసెస్ మిషన్ కింద సౌర గాలి, రేడియేషన్, స్పేస్‌క్రాఫ్ట్ మెటీరియల్స్, అంతరిక్షంలో కోల్డ్ వెల్డింగ్‌పై పరిశోధనలు చేయబోతున్నారు.

# వచ్చే ఎన్నికల్లో ట్రూడో ఓటమి ఖాయం


**కెనడా ప్రధానిపై మస్క్ విమర్శలు**



టొరంటో: కెనడాలో పార్లమెంటరీ ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. మరోసారి అధికారం దక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్న ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడోపై టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు చేశారు. కెనడాలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రధాని ట్రూడో ఓడిపోతారని జోస్యం చెప్పుకొచ్చారు. ఇటీవల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంలో మస్క్ కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో ట్రూడోను వదిలించుకునేందుకు కెనడాకు సాయం చేయండి అంటూ ఓ యూజర్ ఎలాన్ మస్క్‌ను వేడుకున్నారు. దీంతో 'అతడు రాబోయే ఎన్నికల్లో జస్టిన్ ట్రూడో ఓడిపోతాడు అని సదరు యూజర్‌కు రిప్లై ఇచ్చారు. కాగా, కెనడా పార్లమెంట్‌లో 338 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. జస్టిన్ ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యులు ఉండగా.. ప్రధాని మిత్రపక్షాల సపోర్టుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నడిపించారు. అయితే, ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతృప్తి మొదలైంది. ఈ క్రమంలో ఆ దేశంలోని మన దేశ దౌత్యవేత్తలను భారత్ వెనక్కి రప్పించగా.. ఢిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించింది.

## అమెరికాలోని రెండు రాష్ట్రాల్లో

# ఇంకా కొనసాగుతున్న ఓట్ల లెక్కింపు



వాషింగ్టన్: అమెరికా ఎన్నికల్లో రెండు రాష్ట్రాలు మినహా అన్నింటా ఫలితాలు వెలవడ్డాయి. ఆరిజోనా, నెవడాలో మాత్రం ఇంకా తుది ప్రకటన వెలువడలేదు. ఇక్కడ కూడా ట్రంప్ స్పష్టమైన ఆధిక్యం చాటుకొన్నా.. ఇంకా చిక్కుముడి మాత్రం వీడటం లేదు. నెవడాలో ఆరు ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. ఇక్కడ దాదాపు రెండు దశాబ్ధాల తర్వాత రిపబ్లికన్ల గాలి వీస్తోంది. ఆరిజోనాలో 11ఎలక్టోరల్ ఓట్లు ఉన్నాయి. ఇది గత రెండు ఎన్నికల్లో విభిన్న ఫలితాలను ఇచ్చింది. నెవడాలో 94శాతం ఓట్ల కౌంటింగ్ పూర్తయింది. వీటిల్లో 51శాతం రిపబ్లికన్లకు వచ్చాయి. ఇక కమలా హారిస్‌కు ఇక్కడ 47.2శాతం ఓట్లు లభించాయి. ఆరిజోనాలో 70శాతం లెక్కించగా.. ట్రంప్‌నకు 52.3, కమలకు 46.8శాతం ఓట్లు వచ్చాయి. ఇక్కడ ఫలితాలు వెలువడేందుకు ఇంకా మరికొన్ని రోజులు పట్టొచ్చని అమెరికా మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆరిజోనాలో చాలామంది మెయిల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేశారని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. వీటి కౌంటింగ్‌కు ఎంత లేదన్నా కనీసం 10నుంచి 13రోజుల సమయం పడుతుందని అధికారులు చెప్పారు.

# తప్పుడు ఆరోపణలు వ్యాప్తి చేసిన ఎంపీ

● కేసు నమోదు చేసిన పోలీసులు ● రోజుకో మలుపు తిరుగుతున్న కర్ణాటక వక్ఫ్ బోర్డు వివాదం ● బీజేపీ-కాంగ్రెస్ మధ్య పతాక స్థాయిలో మాటల యుద్ధం ● వక్ఫ్ బోర్డు ఆక్రమణల వల్ల ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడని బీజేపీ ఎంపీ తేజస్వి సోషల్ మీడియాలో పోస్టు




బెంగళూరు: కర్ణాటకలో వక్ఫ్ బోర్డ్ వివాదం రోజుకో మలుపు తిరుగుతోంది. ముఖ్యంగా ఈ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య రోజూ మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. అయితే ఈ వార్ తాజాగా కేసుల వరకు చేరుకుంది. ఇటీవల వక్ఫ్ బోర్డ్ ఆక్రమణల వల్ల మనస్థాపానికి గురైనఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడని, కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు.

అయితే దీనిపై మండిపడ్డ కాంగ్రెస్.. బీజేపీ ఎంపీ తప్పుడు ఆరోపణలు చేశారంటూ ఏకంగా పోలీసు కేసు పెట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని హావేరి జిల్లాకు చెందిన రైతు రుద్రప్ప చన్నప్ప బాలికై తన భూమిని వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకోవడంతో ఆత్మహత్య చేసుకున్నాడని.. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, మంత్రి జమీర్ అహ్మద్ చర్యల వల్ల రైతులు కుంగిపోతున్నారని.. ఎంపీ సూర్య ఇటీవల సోషల్‌మీడియా వేదికగా ఆరోపించారు.

అయితే 2022 జనవరిలో రైతు రుద్రప్ప పంట నష్టం, రుణ భారం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని, భూ సమస్యల వల్ల కాదని హావేరీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్పష్టంచేశారు.

రైతు ఆత్మహత్యను వక్ఫ్ భూములకు ముడిపెడుతూ పోస్టు పెట్టి.. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణలతో ఎంపీతో పాటు రెండు కన్నడ పత్రికల ఎడిటర్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వక్ఫ్ నోటీసులకు వ్యతిరేకంగా హావేరీలో రైతులు నిరసన తెలియజేస్తున్నారని, ఈ ఘటనతో రైతు రుద్రప్ప మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్నారని వార్తాపత్రికలు పేర్కొన్నాయి. కాగా ఆ పోస్టును ప్రస్తుతం సూర్య డిలీట్ చేశారు.

కర్ణాటక అంతటా వక్ఫ్ భూముల సమస్యలపై ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంపీ తేజస్వి సూర్య, జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ ఆందోళన చేపడుతున్న రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు.

వక్ఫ్ ఆస్తులపై నిజనిర్ధరణ నివేదికను పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అందజేస్తామని పాల్ ప్రకటించారు. ఇదిలావుండగా, రైతులకు కొత్త వక్ఫ్ నోటీసులు జారీని నిలిపివేయాలని, ఇప్పటికే ఉన్న నోటీసులను ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అధికారులను ఆదేశించారు.

# పురుషులు మహిళల బట్టలు కుట్టొద్దు

● మహిళల దుస్తుల కొలతలు అస్సలుతీసుకోరాదు ● అమ్మాయిలకు కటింగ్ పనులు కూడా చేయరాదు ● జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలకు మహిళా ట్రైనర్లే ఉండాలి ● ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ప్రతిపాదనలు

లఖ్‌నవూ: పురుషుల దురుద్దేశాలను నిరోధించడంతో పాటు 'బ్యాడ్ టచ్' నుంచి మహిళలను రక్షించేందుకు గానూ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ కీలక ప్రతిపాదనలు చేసింది. మహిళల దుస్తుల కొలతలను పురుష దర్జీలు తీసుకోకూడదని పేర్కొంది. అమ్మాయిల శిరోజాలను కత్తిరించే పనులు కూడా చేయకూడదని ప్రతిపాదించింది. ఈ మేరకు మహిళా కమిషన్ సభ్యురాలు హిమానీ అగర్వాల్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కమిషన్ ఈ ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు."ఇలాంటి వృత్తుల్లో ఉన్న పురుషులు అమ్మాయిలను అసభ్యంగా తాకుతూ వేధించేందుకు ప్రయత్నించే అవకాశాలున్నాయి. అలాంటి వాటి నుంచి మహిళలను రక్షించేందుకే ఈ ప్రతిపాదనలు చేశాం" అని హిమానీ అగర్వాల్ వెల్లడించారు. మహిళల భద్రతను మెరుగుపరిచే లక్ష్యం కోసం వివిధ విధానాలను అన్వేషిస్తున్నట్లు మనీషా అహ్లోవత్ తెలిపారు. ఈ నేపథ్యంలో మగవారి చెడు ఉద్దేశాలు, బ్యాడ్ టచ్, అసభ్య ప్రవర్తన నుంచి మహిళలను రక్షించేందుకు ఈ ప్రతిపాదనలు చేసినట్లు చెప్పారు. మరోవైపు ఈ ప్రతిపాదనలసాధ్యాసాధ్యాలను ఇంకా నిర్ణయించలేదని మనీషా అహ్లోవత్ తెలిపారు. తుది ఆమోదం తర్వాత ఈ ప్రతిపాదనలను గ్రౌండ్ లెవల్లో అమలు చేసేందుకు తగిన విధానాలు, చట్టాలు రూపొందించడం కోసం ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పిస్తామని ఆమె అన్నారు.



**కమిషన్ చేసిన ప్రతిపాదనలు ఇవే.**

అమ్మాయిల దుస్తుల కొలతలు మహిళలు మాత్రమే తీసుకోవాలి. ఈ ప్రాంతాల్లో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

ఇక సెలూన్‌లలో మహిళా కస్టమర్లకు అమ్మాయిలే సేవలందించాలి.

జిమ్, యోగా సెంటర్లలో అమ్మాయిలకు మహిళా ట్రైనర్లే ఉండాలి. అలాంటి జిమ్‌లను తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయాలి.

స్కూల్ బస్సుల్లో తప్పనిసరిగా మహిళా ఆయా లేదా ఉపాధ్యాయిని ఉండాలి. డ్రామా ఆర్ట్ సెంటర్లలో అమ్మాయిలకు మహిళా డ్యాన్స్ టీచర్లను ఏర్పాటు చేయాలి.

మహిళల వస్తువులను విక్రయించే దుకాణాల్లో తప్పనిసరిగా మహిళా సిబ్బందే ఉండాలి.

కోచింగ్ సెంటర్లలో సీసీటీవీలు ఏర్పాటు చేయాలి.

సూర్య
హైదరాబాద్ శనివారం
9 నవంబర్ 2024





## జర్నలిస్ట్ కమిటీలు చురుకుగా పని చేయాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు ఆరోగ్య, ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ, దాడుల వ్యతిరేక, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరుల సంక్షేమ, భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు, టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు. అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా కమిటీ కృషి చేయాలన్నారు.
ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ, కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప, గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ తో పాటు, సభ్యులు కంది,శ్రీనివాస్ రెడ్డి రజినీకాంత్,శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# మళ్లీ హైడ్రా యాక్షన్ షురూ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: గ్రేటర్ పరిధిలోని అక్రమ కట్టడాలన్నీ కూల్చివేసే అధికారాన్ని తెలంగాణ ప్రభుత్వం హైడ్రాకు ఇచ్చింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ చట్టంలో పలుమార్పులు చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో మున్సిపల్ శాఖ. 374 ప్రత్యేక సెక్షన్ చేర్చింది. దీంతో బల్దియాతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల పరిధిలో హైడ్రా దూకుడు పెంచనుంది.. ఇక నుంచి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తారు. హైదరాబాద్ నగరంలో హైడ్రా మళ్లీ యాక్షన్ మొదలు పెట్టింది. గ్రేటర్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన 50 మందికి ఇవాళ శుక్రవారం నోటిసులు జారీ చేసింది. జీహెచ్ఎంసీలో పార్కులు, ఫుట్ పాత్లు, నాలాలు, రోడ్లను ఆక్రమించిన వారిపై హైడ్రా అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారు... నోటిసులు అందుకున్న 15 రోజుల్లో తొలగించకపోతే కూల్చివేస్తామని హైడ్రా అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.
ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో హైడ్రాకు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు అధికారులు హైడ్రా డైరెక్షన్లోనే నోటీసులు జారీ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో 199 విడుదల చేసింది. గ్రేటర్ పరిధిలోని అక్రమ కట్టడాలన్నీ కూల్చివేసే అధికారాలను హైడ్రాకు ఇచ్చింది. జీహెచ్ఎంసీ చట్టంలో పలుమార్పులు చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలో మున్సిపల్ శాఖ. 374బి ప్రత్యేక సెక్షన్ చేర్చింది. దీంతో బల్దియాతో పాటు 27 మున్సిపాలిటీలు, 33 గ్రామాల పరిధిలో హైడ్రా దూకుడు పెంచనుంది.. ఇక నుంచి జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షిస్తారు. అక్రమ కట్టడాలకు నోటిసులు జారీ నుంచి కూల్చివేతల వరకు అన్నీ హైడ్రా అమలు చేయనుంది.





## వచ్చే నాలుగేళ్లలో బీఆర్ఎస్ నేతలకు సినిమా చూపెడతాం.. : మైనంపల్లి మాస్ వార్నింగ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరెలు పెద్ద స్కామని సంచలన ఆరోపణలు చేశారు. వచ్చే నాలుగేళ్లలో బీఆర్ఎస్ నేతలకు సినిమా చూపెడతామని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. శ్రీలంక, బంగ్లాదేశ్ తరహా కావద్దనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను, వక్ఫ్ బోర్డు భూములను అమ్ముకుందని ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం ఐదేళ్లు ఏం చేయలేదని..మాటలతో మభ్య పెట్టీ ఓట్ల రాజకీయం చేశారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సంచలన ఆరోపణలు చేశారు. ఇవాళ(శుక్రవారం) సిద్దిపేట పట్టణ పరిధిలోని టీహెచ్ఆర్ నగర్లో వివిధ పార్టీల నుంచి పలువురు నేతలు, కార్యకర్తలు మైనంపల్లి హనుమంతురావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో ఏసీపీ మధు కేక్ కట్ చేశారు. జిల్లా కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతురావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎలాంటి కష్టం వచ్చిన గుండెల్లో పెట్టుకుంటామని అన్నారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులుగా కాపాడుకుంటామని తెలిపారు. సిద్దిపేట జిల్లా పోలీస్ కుటుంబ సభ్యులకు త్వరలోనే బట్టలు పంపిణీ చేస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా 10 చీరెలు పంపిణీ చేశా. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరెలు పెద్ద స్కాం. వచ్చే నాలుగేళ్లలో బీఆర్ఎస్ నేతలకు సినిమా చూపెడతాం. శ్రీలంక, బంగ్లాదేశ్ తరహాలో తెలంగాణ రాష్ట్రం కావద్దనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను, వక్ఫ్ బోర్డు భూములను అమ్ముకుంది. బీఆర్ఎస్ నేతలు లక్షల కోట్లకు ఎదిగారు. కేసీఆర్ ప్రభుత్వం ఒక్కొక్కరిపై లక్షన్నర రూపాయలు అప్పు చేసింది. కేసీఆర్ హయాంలో సిద్దిపేటలో మాత్రమే అభివృద్ధి అయింది.. మిగతా నియోజక వర్గాలను ఎందుకు అభివృద్ధి చేయలేదు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంది. గతంలో తెలంగాణను కల్వకుటుంబం దోచింది. పది కాలాల పాటు రేవంత్ ప్రభుత్వం ఉండాలి. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదు. ప్రాణాలు కోల్పోయింది మీరు సుఖ పడ్డది వారు. నాకు ఎవ్వరేమి ఇచ్చారనేది కాకుండా సమాజానికి మనం ఏం చేశామనేది ఆలోచన చేయాలి అని మైనంపల్లి హనుమంతురావు పేర్కొన్నారు.

## మెఘా కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసే దమ్ముందా: కేటీఆర్

హైదరాబాద్లో మూసీ బాధితులు ఉంటే నల్గొండ జిల్లాలో మూసీ పరివాహక ప్రాంత రైతులను సీఎం రేవంత్ రెడ్డి కలవడంలో ఆంతర్యం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే మూసీ నది వునరుజ్జీవ సంకల్ప పాదయాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ట్విటర్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్లో ఇల్లు కూల్చి నల్గొండ మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటించడం ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. కూల్చిన ఇల్లు ఎక్కడ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ అంటూ ధ్వజమెత్తారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు రేవంత్ రెడ్డి పాలన ఉందని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. హైదరాబాద్లో మూసీ బాధితులు ఉంటే నల్గొండ జిల్లాలో మూసీ పరివాహక ప్రాంత రైతులను రేవంత్ రెడ్డి కలవడంలో ఆంతర్యం ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. ఆగిన గుండెలెక్కడ, రగిలిన మనసులెక్కడ.. మీరు చేసిన ఎర్రరంగు మార్కింగ్ ఎక్కడ, మీరు చేస్తున్న పాదయాత్ర ఎక్కడ? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మీ కుట్రలకు అంబర్పేట్- అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే వుట్టినరోజు వేడుకలను రేవంత్ రెడ్డి జరుపుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిల్సుఖ్ నగర్ ఢీలా పడ్డిందని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి అన్యాయాలకు ఆవేదనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి నల్గొండలో కాదని అన్నారు. హైదరాబాద్ వైపు చూడాలని, ఈ ప్రాంతంలో పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు. తేలు మంత్రం వేయడం తెలియని వ్యక్తి.. పాము కాటుకు మంత్రం వేసినట్లు.. పాలన తెలియని రేవంత్ రెడ్డికి పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్లో మట్టి పోశారంటూ మండిపడ్డారు. నాయకత్వం అంటే కూల్చడం కాదు నిర్మించడమని అన్నారు. నాయకత్వం అంటే దారి తప్పడం కాదు చూపడమని కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ముఖ్యమంత్రి, మంత్రులు పర్యటనలు చేసిన ప్రతిసారీ మా పార్టీ నేతలను ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టుల పేరుతో నిర్బంధించడం అలవాటుగా మారింది. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే మా నేతల హక్కుని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోంది. ఎన్ని నిర్బంధాలకు గురి చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై, హామీల అమలు వైఫల్యంపై నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం అని స్పష్టం చేశారు.



## కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్ కేసు ఏమైంది


### తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆరే.. బండి సెన్సేషనల్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ఈ కామెంట్స్ చర్చకు దారితీశాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు.
కాంగ్రెస్ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు.
అభ్యర్థి లేదు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్లీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్ను అడ్డుకుంటున్నారన్నారు.
ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్లో హరీష్ రావు ఎంతో కొంత క్రెడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.
కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్కు రాజ్భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు.
బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు. నీ బిడ్డ పెళ్లికి కూడా వెళ్లకుండా ఇబ్బంది పెట్టారు. నిన్ను జైలుకు పంపించారు.
జైలుకు పంపించిన వారితో కాంప్రమైజా.. రేవంత్ – కేటీఆర్ మధ్య ఒప్పందం ఉంది కాబట్టే కేటీఆర్ను అరెస్ట్ చేయ డం లేదు. ఆరు గ్యారంటీల అమలు మీద పాదయాత్ర చేయాలి. ఇల్లు కూల్చిన చోట రేవంత్ పాదయాత్ర చేయాలి. కలలో కూడా కేటీఆర్కు బండి సంజయ్ కనిపిస్తున్నాడు అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు.

# డ్రగ్స్ కేసులో పట్టుబడిన మహిళకు 13 ఏళ్ల జైలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తూ.. అడ్డంగా దొరికన ఓ విదేశీ మహిళకు ఎల్బీ నగర్లోని రంగారెడ్డి అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఆమెకు 13 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ. లక్ష జరిమానా విధించింది. ఆమె నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ హెరాయిన్ విలువ రూ. 25 కోట్లకు పైనే ఉంటుందని డీఆర్ఐ అధికారులు వెల్లడించారు.
డ్రగ్స్ కేసులో పట్టుబడిన ఓ విదేశీ మహిళకు 13 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. అలాగే ఆమెకు రూ. లక్ష జరిమానా సైతం విధించింది. 2021 జూన్లో ఉగాండాకు చెందిన ఓ మహిళ హరారే నుంచి హైదరాబాద్కు వచ్చింది. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్పోర్టులో భద్రతా చర్యల్లో భాగంగా ఆమెను సిబ్బంది తనిఖీ చేశారు. ఆ క్రమంలో ఆమె వద్ద భారీగా డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఆ డ్రగ్స్ను డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై ఎన్డీపీఎస్ 1985 యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. దీంతో దాదావు మూడున్నరేళ్ల పాటు ఈ కేసు విచారణ జరిగింది. అందులోభాగంగా ఎల్బీ నగర్లోని రంగారెడ్డి అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శుక్రవారం ఈ కేసులో తుది తీర్పు వెలువరించారు. దీంతో ఆమెకు కఠిన జైలు శిక్షతోపాటు జరిమానా సైతం విధించారు. ఆఫ్రికా దేశమైన ఉగాండాకు చెందిన సదరు మహిళ వద్ద 3.9 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే పట్టుబడిన డ్రగ్స్.. హెరాయిన్ విలువ రూ. 25 క్లోకు పైనే ఉంటుందని డీఆర్ఐ అధికారులు వివరించారు. మరోవైవు గత ప్రభుత్వ హయాంలోనే కాదు రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో సైతం హైదరాబాద్ మహానగరంలో నిత్యం ఎక్కడో అక్కడ డ్రగ్స్ పట్టుబడుతుంది. అలాగే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్లోని పలు పబ్లపై పోలీసులు వరుస దాడులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పబ్లో వారి నుంచి భారీగా డ్రగ్స్ పట్టుబడుతున్నాయి. ఈ సందర్భంగా పబ్లతోపాటు పట్టుబడిన వారిపై కేసులు సైతం పోలీసులు నమోదు చేస్తున్నారు. అయినా.. డ్రగ్స్ అక్రమ రవాణా మాత్రం ఎక్కడ ఆగడం లేదు. అంతేకాదు ఈ డ్రగ్స్ అక్రమ రవాణా వెనుక వివిధ రాజకీయ పార్టీల నేతల హస్తం ఉందంటూ ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. అలాంటి వేళ.. డ్రగ్స్ పట్టుబడితే కఠిన శిక్షలు విధించేలా ప్రభుత్వం చట్టాలకు పదను పెట్టాలంటూ ప్రభుత్వానికి ప్రజలు సూచిస్తున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో పోలీసులు తనిఖీల్లో విదేశీయుల వద్ద నుంచి భారీగా డ్రగ్స్ లభ్యమవుతున్నాయి. ఈ సందర్భంగా వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. కానీ ఆ తర్వాత ఈ కేసుల్లో వారికి ఎలాంటి శిక్షలు విధించారనే విషయం మాత్రం బయటకు రావడం లేదు. కానీ రంగారెడ్డి కోర్టు శుక్రవారం వెలువరించిన తీర్పుతో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న వారిలో గుబులు రేవుతుందని నగర వాసులు పేర్కొంటున్నారు. ఇటువంటి కఠిన శిక్షలు అమలు అయితేనే కానీ.. డ్రగ్స్ వినియోగానికి వుల్ స్టాప్ పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## వేణు స్వామికి మరోసారి షాక్.. : మహిళా కమిషన్ నోటీసులు..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జ్యోతిష్యుడు వేణు స్వామికి మరోసారి షాక్ తగిలింది. విచారణకు రావాలని మహిళా కమిషన్ మరోసారి నోటీస్ జారీ చేసింది. జ్యోతిష్యుడు వేణు స్వామికి మరోసారి షాక్ తగిలింది. మహిళా కమిషన్ రెండో సారి నోటీసులు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు మహిళా కమిషన్ మరోసారి నోటీస్ జారీ చేసింది. ఈ నెల 14వ తేదీన కమిషన్ ముందు హాజరవ్వాలని నోటీసులో పేర్కొంది. మొదటి నోటీసుకు హాజరవ్వకుండా వేణు స్వామి కోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే విధించింది. అయితే, తాజాగా గతంలో ఇచ్చిన స్టేను ఎత్తివేయడంతో మహిళా కమిషన్ మరోసారి నోటీసులు జారీ చేసింది. నాగ చైతన్య, శోభిత వైవాహిక జీవితం త్వరలోనే ముగుస్తుంది అని వేణు స్వామి జ్యోషం చెప్పిన సంగతి తెలిసిందే. ఆయన చెప్పిన జ్యోషంపై అక్కినేని అభిమానులతో పాటు, మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడిపై చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియాలో సైతం పెద్ద ఎత్తున డిమాండ్స్ వచ్చాయి. గతంలో మహిళ జర్నలిస్టులు సైతం ఉమెన్ కమిషన్ కు వేణు స్వామిపై ఫిర్యాదు చేశారు. సెలబ్రేటీల జీవితాల గురించి జ్యోతిష్యం చెబుతూ వేణుస్వామి విమర్శల పాలయ్యారు. గతంలో అక్కినేని హీరో నాగ చైతన్య, స్టార్ హీరోయిన్ సమంత ప్రేమ పెళ్లి చేసుకున్న విడిపోతారని ఆయన జ్యోతిష్యం చెప్పాడు. అయితే, కారణాలు ఏవైనా ఆయన చెప్పినట్లుగానే నాగ చైతన్య, సమంత విడిపోయారు. ఇటీవల నాగ చైతన్య శోభిత దూళిపాళ్లతో ఎంగేజ్మెంట్ చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, వీరిద్దరూ కూడా పెళ్లి చేసుకున్నా వీడిపోతారని వేణుస్వామి జాతకం చెప్పాడు. దీంతో వేణుస్వామి మరోసారి వివాదంలో పడ్డారు. ఇలా సెలబ్రేటీల జీవితాల గురించి జాతకం చెబుతూ వేణుస్వామి నిత్యం వివాదంలో పడుతుంటారు.

## అదిరిపోయేలా రేవంత్ బర్త్డే కానుక..

# హైడ్రా నోటీసులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తాజా అధికారాలతో ఆక్రమణలకు సంబంధించి హైడ్రా నోటీసులు జారీ చేయనుంది. ఆయా నిర్మాణదారులు సంబంధిత అనుమతి పత్రాలు, అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించని పక్షంలో ఆర్డర్స్ జారీ చేస్తుంది. వారు ఇచ్చే వివరణ అప్పటికీ సహేతుకంగా లేకుంటే నిర్మాణం కూల్చివేత/సీజ్ చేసే అధికారం హైడ్రాకు ఉంటుంది. చెరువులు, పార్కుల్లో అక్రమ నిర్మాణాలపై ఆదిలో ఉక్కుపాదం మోపిన హైడ్రా... తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో కొంత కాలంగా ఆచితూచి వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడంతోపాటు చెరువుల వాస్తవ విస్తీర్ణం, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ నిర్ధారణపై దృష్టి సారించింది. ఇందుకోసం సర్వే ఆఫ్ ఇండియా, ఎన్ఆర్ఎస్సీ సాంకేతిక సహకారం తీసుకుంటోంది.

చట్టపరంగా ముందుకు..

జీవో జారీ నేపథ్యంలో ఇక నుంచి చట్టపరంగా ముందుకు వెళ్లాలని సంస్థ భావిస్తోంది. వాస్తవానికి రోడ్లు, పార్కులు, చెరువుల్లో ఆక్రమణలను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేసే అధికారాలు జీహెచ్ఎంసీతోపాటు మునిసిపాలిటీలకు ఉన్నాయి. కానీ, కూల్చివేతలపై హైకోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో నోటీసుల జారీ, స్పీకింగ్ ఆర్డర్స్ తర్వాతే హైడ్రా నిర్ణయం తీసుకోనుంది. ఔటర్రింగ్ రోడ్డు వరకు హైడ్రా పరిధి ఉన్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ వరకు జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం, వివిధ ప్రాంతాల్లోని 27 మునిసిపాలిటీలు/కార్పొరేషన్ల పరిధిలో మునిసిపల్ చట్టం ప్రకారం ముందుకు సాగనున్నట్టు కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. తాజా జీవోతో హైడ్రా మరింత బలపడిందని, పూర్తి స్థాయిలో అధికారాలు వచ్చాయన్నారు. అనధికార భవనాలను కూల్చివేయడంతోపాటు ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారికీ హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని తెలిపారు.

## తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

# ఆపరేషన్లో కీలక పరిణామం..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆపరేషన్ కంబోడియాలో కీలక పరిణామం చోటుచేసుకుంది. యూపీకి చెందిన సదకత్ ఖాన్ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణలో సైబర్ క్రైమ్ నేరాల కోసం ఓ ముఠా నిరుద్యోగులకు వల వేసి కంబోడియా తరలిస్తుంది. కంబోడియాలో ఉద్యోగాల పేరిట చేర్చుకున్న తర్వాత వారిని బలవంతంగా సైబర్ క్రైమ్ నేరాలు చేయాలని బలవంతం చేస్తారు. ఈ క్రమంలోనే ఓ బాధితుడు చిక్కుకోగా అతడి నుండి అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిరిసిల్లకు చెందిన ఓ యువకుడిని ఉద్యోగం పేరిట ఆ ముఠా కంబోడియా పంపింది. కంబోడియా చేరుకోగానే చైనాకు చెందిన సైబర్ క్రైమ్ ముఠాలకు యువకుడిని అప్పజెప్పారు. ప్రాసెసింగ్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, వీసాఫీజు అంటూ కంబోడియాకు పంపేముందు ఆ ముఠా యువకుడి నుండి లక్ష నలభై వేలు వసూలు చేసింది.
అయితే, కంబోడియా చేరుకోగానే యువకుడి వద్ద పాస్ పోర్టును లాక్కుని సైబర్ నేరాలు చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో ఆ బాధిత యువకుడు తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. సిరిసిల్లకు చెందిన యువకుడి తల్లి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు యూపీకి చెందిన సదకత్ ఖాన్ ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా బారిన సుమారు 500 నుండి 600 మంది చిక్కుకున్నట్లు సమాచారం.

## మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మహారాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సంబరాలు జరువుకున్నారు. అర్ధరాత్రి కేక్ కట్ చేసి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హ్యాపీ బర్త్డే టూ యు రేవంతన్న అని అన్నారు. మహారాష్ట్రలో రేవంత్ అన్న బర్త్ డే జరువుకోవడం ఆనందంగా ఉందనీ, మహారాష్ట్ర ఎన్నికల్లో ఉన్నందున సోదరుడు రేవంత్ రెడ్డి గారి జన్మదిన రాష్ట్రంలో నిర్వహించుకోలేకపోతున్నాం అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో శక్తివంతంగా పరిపాలిస్తూ ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిలో ఉండాలని దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## మాల యువత రాజకీయంగా

# చైతన్యం కావాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాల యువత రాబోయే రబోయే స్థానిక ఎన్నికలలో నిలబడాలి. రాజకీయ ఉనికి, మన బలాన్ని పాలకులకు చూపించాలని మాల మహనాడు జాతీయ అధ్యక్షుడు శ్రీ కృష్ణ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ లో అదే విధంగా ఆంధ్ర లో మనల్ని తక్కువ చేసి చెయ్యని నేరానికి దోషులుగా సమాజానికి చూపించిన అగ్రవర్ణాల పార్టీలకు బుద్ధి చెప్పడానికి దయచేసి సర్పంచుల నుండి కార్పొరేటర్ వరకుస్వతంత్రంగా పోటీ చేయాల్సిన ఆవశ్యకత ఉందని రెండు ప్రాంతాల యువత కు మాలమహనాడు మనవి చేస్తున్నది. ఓడిపోతామా గెలుస్తామనా అనే అంశాల పైన అలోచన చేయకుండా రాజకీయ రంగంలోకి దిగాలని కోరుతూ జై భీమ్ లతో మాలమహనాడు జాతీయ అద్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ స్పష్టం చేశారు.

## తోపుడు బండి సాదిక్ అలీ మరణం తీరనిలోటు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పడి పోతున్న పతన సంస్కృతిని వునరుజ్జీవములో విశేష కృషి చేసినవారు తోవుడి బండి సాధిక్ అలి అని మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక గ్రంథాలయ ఉద్యమానికి ,ఆదివాసీల విద్యా వికాసానికి సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ అలీ గుండె పోటుతో అకాల మరణానికి సీతక్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు .
కరోనా కాలంలో ములుగు, ఖమ్మం ఏజెన్సీ లో వైద్య సామాగ్రి పంపిణీ, విద్యా అవసరాలని తీర్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. విలువలతో కూడిన ప్రజా అనుకూల, ప్రజా పరిపాలన విశ్లేషణలతో ఆదర్శ పాత్రికేయ వృత్తిని కొనసాగించారని అన్నారు .
వందలాది గ్రామాలలో తోవుడి బండి పేరుతో పాద యాత్రతో గ్రంథాలయాలు స్థాపించి జ్ఞాన విప్లవానికి దోహదం చేశారన్నారు. వందలాది విద్యార్థుల ఉన్నత విద్యా ఆర్థిక అవసరాలను గొప్ప దాతృత్వం ,ఆదివాసి బడులలో మధ్యాహ్న భోజనం ఏర్పాటును తెలంగాణ సమాజం ఎప్పటికీ గుర్తు ఉంచుకుంటుందని ,ఆపదలో ,అవసరాలలో ఉన్న వారికి అక్షయపాత్ర లాగా మానవీయతను అందించిన సాధిక్ జీవితం అనుసరణీయం అని అన్నారు .ఆ స్ఫూర్తిని వారసత్వాన్ని కొనసాగిస్తుందని సీతక్క ఘన నివాళులు అర్పించారు.



# ఏపి టూరిజంలో ఒక అడుగు ముందుకు

- పర్యాటక రంగంలో మరో విప్లవం
- దుర్గా మల్లేశుడి నుంచి శ్రీశైల మలన్న వరకు 'సీ ప్లేన్'

**పర్యాటకానికి సాంకేతిక సొబగులు అద్దుతోంది ఏపీ సర్కార్. పర్యాటకులకు మరుపురాని అనుభూతి పంచేందుకు సమాయత్తమవుతోంది. పర్యాటక రంగం లో మరో విప్లవం.. ఎస్.. మొన్న డ్రోన్‌షోతో ఆకట్టుకున్న ఏపీ ప్రభుత్వం మరో ప్రయోగానికి రెడీ అయ్యింది. ఇటీవల జాతీయస్థాయి డ్రోన్ సమిట్ నిర్వహించగా ఇప్పుడు సీ ప్లేన్ ప్రయోగం చేస్తున్నారు. విజయవాడలోని దుర్గామల్లేశ్వర ఆలయం, శ్రీశైలంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయం సందర్శనకు వెళ్లే భక్తులకు సౌలభ్యంగా ఉండేలా దీన్ని రూపొందిస్తున్నారు. సీ ప్లేన్స్ లాంచ్‌తో పర్యాటకంగా విజయవాడ మరింత అభివృద్ధి చెందుతుందని చెబుతున్నారు స్థానికులు. ఈనెల 9న విజయవాడ పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్' ప్రయోగానికి శ్రీకారం చుట్టబోతోంది. డీ హవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తారు. మరిన్ని వివరాలలోకి వెళితే..**





సందర్శనకు వెళ్లే భక్తులకు సౌలభ్యంగా ఉండేలా సీ ప్లేన్ను ఏర్పాటు చేస్తున్నారు. సీ ప్లేన్ ప్రయాణం ప్రజలకు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుందని అధికారులు అంటున్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వశాఖ, రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ సంయుక్తంగా సీ ప్లేన్ ప్రయోగం చేస్తున్నాయి. ప్రయోగం విజయవంతమయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని అధికారులు చెబుతున్నారు.

ఇక, సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా శ్రీశైలంలో ట్రయల్ రన్ విజయవంతం అయ్యింది.. పాతాళగంగలో సీ ప్లేన్ ల్యాండింగ్, రోప్ వే, రోడ్డు మార్గంలో దర్శనానికి వెళ్లే దారులలో ట్రయల్ రన్ నిర్వహించారు అధికారులు.. శనివారం రోజు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుండి సీ ప్లేన్ లాంఛనంగా ప్రారంభించి.. సీ ప్లేన్ లో శ్రీశైలం పాతాళగంగంలో ల్యాండ్‌కానున్నారు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు.. ఆ తర్వాత శ్రీశైలం మల్లన్నను దర్శించు కోనున్నారు.. ఇక, అదే సీప్లేన్‌లో తిరిగి విజయవాడలోని పున్నమి ఘాట్‌కు వెళ్లనున్నారు సీఎం చంద్రబాబు.. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహా పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు.

## దుర్గాఘాట్‌లో వాటర్ ఏరోడ్రమ్

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రకాశం బ్యారేజీ దగ్గర వాటర్ ఏరోడ్రమ్ ఏర్పాటు చేయనున్నారు. సీ ప్లేన్ వాటర్ వే కూడా ఏర్పాటు చేస్తారు. వాటర్ ఏరో డ్రమ్ ఏర్పాటుకు ఇప్పటికే సివిల్ ఏవియేషన్ అధికారులు స్థల పరిశీలన చేశారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం దిగువన దుర్గాఘాట్ సమీపంలో వాటర్‌డ్రోమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నారు. సీ ప్లేన్ రాకపోకలకు వాటర్‌డ్రోమ్ ఎంతో కీలకంగా మారనుంది. విమానాశ్రయాలలో ఏరోడ్రమ్ ఎంత కీలకంగా ఉంటుందో.. వాటర్ డ్రోమ్ కూడా అంతే కీలకంగా పనిచేస్తుంది. వాటర్ డ్రోమ్ ద్వారానే సీ ప్లేన్‌ను నిర్వహించటం సాధ్యమవుతుంది.

## బెజవాడ-శ్రీశైలం మధ్య ఆధ్యాత్మిక బంధం

సీ ప్లేన్ ప్రాజెక్టుతో విజయవాడ - శ్రీశైలం మధ్యన ఆధ్యాత్మిక బంధం ఏర్పడనుంది. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న



భక్తులు శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జులను కూడా దర్శించుకునే భాగ్యం సీ ప్లేన్ ద్వారా కలగనుంది. ఈ రెండు ప్రాంతాల మధ్యన టెంపుల్ టూరిజం మరింత అభివృద్ధి చెందనుంది.

శ్రీశైలం జలాశయం ఎస్ఎల్‌బిసి టన్నెల్ పరిసర జలాల్లో సీ ప్లేన్ ల్యాండ్ కానుంది. , సీ ప్లేన్ ట్రయల్ రన్ ని దగ్గరుండి పరిశీలించారు నంద్యాల జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు.. కాగా, విజయవాడలో సీ ప్లేన్‌ను లాంఛనంగా ప్రారంభించనున్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. సీ ప్లేన్ నుంచి సీఎం వచ్చిన తర్వాత రోప్ వే ద్వారా పైకి వచ్చి ఆలయానికి చేరుకుంటారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్న తర్వాత సీఎం సీప్లేన్లో విజయవాడ వెళ్తారు. తదుపరి. విజయవాడ నుంచి సీ ప్లేన్ లో బయల్దేరి.. శ్రీశైలం వరకు ప్రయాణించనున్నారు సీఎం చంద్రబాబు.. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో పాటు.. పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొననున్నారు.. దీంతో.. ఇప్పటికే శ్రీశైలం పరిసరాలు, పాతాళగంగ పరిసరాలను ఆధీనంలోకి తీసుకున్నాయి భద్రత బలగాలు.. విజయవాడ నుంచి శ్రీశైలం మధ్య సీ ప్లేన్ నడిపేందుకు అనుకూలతలపై ఈ ప్రయోగం నిర్వహిస్తున్నారు. ఇది సక్సెస్ అయితే రాబోయే రోజుల్లో రెగ్యులర్ సర్వీసు ప్రారంభిస్తారు. ఏపీలోని దుర్గామల్లేశ్వర ఆలయం, శ్రీశైలం మల్లన్న స్వామి దేవాలయం



## పర్యాటక రంగానికి మరింత ఊతం

సీ ప్లేన్ ప్రాజెక్టు వల్ల పర్యాటక రంగానికి మరింత ఊతం ఇచ్చినట్టు అవుతుంది. కృష్ణానది, గోదావరి, పెన్నా తదితర నదుల తీరాల వెంబడి ఆహ్లాదకరమైన ప్రకృతి సంపద ఉంది. అలాగే ఎంతో చరిత్ర కలిగిన దేవాలయాలు ఉన్నాయి. సీ ప్లేన్ ప్రాజెక్టుల వల్ల పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందటానికి అవకాశం ఉంటుంది.



## జెట్టీ మీద సీ ప్లేన్ ల్యాండ్

సీ ప్లేన్ ల్యాండింగ్ కోసం ఒక వాటర్ వే ఏర్పాటు చేస్తారు. వాటర్‌వే మాత్రమే కాకుండా.. కృష్ణానదిలో ఎక్కడైనా సీ ప్లేన్ ల్యాండ్ అవగలదు. ప్రయాణికులు ఎక్కటానికి వీలుగా వాటర్‌వే ఏర్పాటు చేస్తున్నారు. వాటర్ వే కోసం దుర్భేధ్యమైన జెట్టీలను ఏర్పాటు చేస్తారు. ఈ జెట్టీ మీద సీ ప్లేన్ ల్యాండ్ అవుతుంది. ప్రయాణికులు బోటులో ఈ జెట్టీ దగ్గరకు వచ్చి సీ ప్లేన్ ఎక్కాల్సి ఉంటుంది. విజయవాడ నుంచి బయలుదేరిన సీ ప్లేన్ నేరుగా శ్రీశైలంలో పాతళగంగ దగ్గర కృష్ణానది మీద ల్యాండ్ అవుతుంది. అతి తక్కువ ఖర్చుతో ఒకే రోజు రాష్ట్రంలోని రెండు ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చు. సీ ప్లేన్ సర్వీసులను ఏ సంస్థ ద్వారా నడుపుతారన్నదానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. మన దగ్గర స్పైస్ జెట్ సంస్థ సీ ప్లేన్‌లను నడుపుతోంది. ఈ సంస్థ ద్వారా విమాన సర్వీసును నడిపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## గోదావరి తదితర ప్రాంతాల్లోనూ సీ ప్లేన్ :

విశాఖ తీరం, నాగార్జునసాగర్, గోదావరి ప్రాంతాల్లోనూ సీ ప్లేన్ల ఏర్పాటుకు రెండోదశలో ప్రయోగాలు చేసే అవకాశాలున్నాయి. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పర్యాటకంగా, సాంకేతికంగా అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు రూపొందిస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆ రాష్ట్రంలో సాంకేతికంగా పర్యాటకంగా అభివృద్ధి చేసే దిశగా ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపడుతోంది. ఇటీవలే జాతీయస్థాయి డ్రోన్ సమిట్ను కూడా నిర్వహించిన విషయం తెలిసిందే. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలోనే సీ ప్లేన్ కోసం ప్రయోగాలు చేపట్టారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దీన్ని పట్టించుకోలేదు.

## ఇప్పటికే దేశంలో

మరోవైపు ఇప్పటికే మన దేశంలో రెండు చోట్ల సీ ప్లేన్ సర్వీసులు ప్రారంభమయ్యాయి. అండమాన్ నికోబార్ దీవులతో పాటుగా, గుజరాత్‌లోనూ సీ ప్లేన్ సర్వీసులు ప్రారంభించారు. దేశంలోనే తొలి సీ ప్లేన్ సర్వీసును గుజరాత్‌లో ప్రారంభించారు. కెవాడియాలోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఐక్యతా విగ్రహం నుంచి అహ్మదాబాద్‌లోని సబర్మతి రివర్ ఫ్రంట్ మధ్య సీ ప్లేన్ సర్వీసును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2020 నవంబర్‌లో ప్రారంభించారు. అయితే కరోనా మహమ్మారి రావటంతో 2021 ఏప్రిల్‌లో ఈ సీ ప్లేన్ సర్వీస్‌ను నిలిచిపోయింది.



## కరోనా తరువాత ఆగిన సేవలు

గుజరాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన సీ ప్లేన్ సర్వీస్ కేవలం 80 రోజులు మాత్రమే సేవలు అందించింది. 2023 ఏప్రిల్ నుంచి ఈ సీ ప్లేన్ సేవలు నిలిపివేశారు. 2024-25 బడ్జెట్ సందర్భంగా గుజరాత్ విమానయానశాఖ మంత్రి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్.. గుజరాత్ అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం వద్దకు పర్యాటకులకు ఆకర్షించేందుకు, ఆ ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఈ సీ ప్లేన్ సర్వీస్



తెచ్చారు. అలాగే కెవాడియా , అహ్మదాబాద్ మధ్య దూరం 200 కిలోమీటర్లు కాగా.. ఈ దూరాన్ని కేవలం 45 నిమిషాల్లో చేరుకునేలా ఈ సీ ప్లేన్ ప్లాన్ చేశారు. అయితే 2 నెలల పాటు సేవలు అందించిన గుజరాత్ సీ ప్లేన్ సర్వీస్ ద్వారా 2,192 మంది ప్రయాణం సాగించారు. అయితే కరోనా సమయంలో వాణిజ్యపరమైన కారణాలతో స్పైస్ షటిల్ సంస్థ దీని నిర్వహణ నుంచి తప్పుకుంది. అలాగే టికెట్ రేట్లను కూడా రూ.5000 చేశారు. సర్వీసులను కూడా తగ్గిస్తూ వచ్చారు. ఆ తర్వాత 2023 ఏప్రిల్ నుంచి నిలిపివేశారు. సీ ప్లేన్ నిర్వహణ చూడ్డానికి ఏ సంస్థ ముందుకు రాని పరిస్థితుల్లో ప్రస్తుతం సర్వీసులు ఆగిపోయినట్లు బడ్జెట్ సందర్భంగా అప్పట్లో గుజరాత్ మంత్రి వెల్లడించారు. సీ ప్లేన్ నిర్వహణకు ఏ సంస్థ ఆసక్తి చూపకపోవటంతో దేశంలోనే తొలి సీ ప్లేన్ సర్వీసుగా నిలిచిన కెవాడియా అహ్మదాబాద్ సీ ప్లేన్ సర్వీస్ ప్రస్తుతం ఆగిపోయింది.

సూర్య
హైదరాబాద్
శనివారం
9 నవంబర్ 2024





# రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు అసలుసిసలైన పరీక్ష : గ్రెగ్ చాపెల్

- వారసత్వాన్ని నిర్ణయించే సిరీస్ అని విశ్లేషణ
- రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్‌లకు కాలంతో అసలుసిసలైన యుద్ధమని వ్యాఖ్య

భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య నవంబర్ 22 నుంచి జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల ఫామ్‌పై చర్చ నడుస్తోంది. న్యూజిలాండ్‌తో ఇటీవల జరిగిన 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో ఇద్దరూ దారుణంగా విఫలమవ్వడమే ఇందుకు కారణంగా ఉంది. స్వదేశంలో గత పది ఇన్నింగ్స్‌లలో కోహ్లీ 192, రోహిత్ 133 పరుగులు మాత్రమే సాధంచారు. దీనిని బట్టి వీరిద్దరూ ఎంత పేలవమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఫామ్‌లోకి రాలేక సతమతమవుతున్న వీరిద్దరిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెట్ దిగ్గజం గ్రెగ్ చాపెల్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తాను ఔట్ అవుతున్న తీరు పట్ల విరాట్ కోహ్లీ విసుగు చెంది ఉంటాడని, అయితే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో పరుగుల దాహంతో ఆడే అవకాశం ఉందని ఆస్ట్రేలియా ఆటగాళ్లను చాపెల్ హెచ్చరించారు. " కోహ్లీ విషయానికి వస్తే.. అతడు తిరిగి పుంజుకోవాలి. అసమానమైన ప్రతిభ, అంకితభావం, అత్యున్నత ప్రమాణాలకు మారుపేరైన కోహ్లీకి ఇటీవలి చెత్త ప్రదర్శన చిరాకు కలిగిస్తుంది.

# సంజూ శివతాండవం

- సూపర్ సెంచరీతో చెలరేగాడు ● సౌతాఫ్రికా జట్టుతో జరుగుతున్న తొలి టీ20లో సంజూ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు





మిగతా బ్యాటర్ల కంటే తాను ఎందుకంత స్పెషల్ అనేది మరోమారు ప్రూవ్ చేశాడు సంజూ శాంసన్. బ్యాటింగ్ అంటే ఇంత ఈజీనా అనిపించేలా థండర్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. సౌతాఫ్రికా బౌలర్లకు నరకం చూపించాడు. ఆ జట్టుతో జరుగుతున్న తొలి టీ20లో సంజూ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మొదట్నుంచి బాదుడు మొదలుపెట్టిన ఈ స్టార్ బ్యాటర్.. వచ్చిన బంతిని వచ్చినట్లు బౌండరీకి తరలిస్తూ పోయాడు. ఆ బౌలర్, ఈ బౌలర్ అనే తేడాల్లేకుండా అందర్నీ దంచికొట్టాడు. ఫోర్లు, సిక్సులతో ప్రొటీస్‌పై శివతాండవం చేశాడు. సూపర్ సెంచరీతో చెలరేగాడు. 27 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు సంజూ. ఆ తర్వాత కూడా అతడు నెమ్మదించలేదు. భారీ షాట్లు బాదుతూ పోయాడు. 47 బంతుల్లో మూడంకెల స్కోరుకు చేరుకున్నాడు. అయితే మరో ఎండ్‌లో అతడికి సహకారం కరువైంది. యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ (7), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (21) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. వీళ్లు ఔటైనా మరో ఎండ్‌లో సంజూ మాత్రం దూకుడు ఆపలేదు. కేశవ్ మహారాజ్, నకాబా పీటర్, ప్యాట్రిక్ క్రూగర్ సహా మిగతా బౌలర్లను కూడా వాయించి వదిలిపెట్టాడు. ఎంత మంది బౌలర్లను మార్చినా ఫలితం లేకపోయింది. స్కోరు బోర్డును బుల్లెట్ పేస్‌తో పరుగులు పెట్టిస్తున్న సంజూ ప్రస్తుతం 101 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ఇప్పటికే 7 బౌండరీలు, 9 భారీ సిక్సులు కొట్టిన అతడు.. ఇంకెంత విధ్వంసం సృష్టిస్తాడో చూడాలి. టీమ్ స్కోరు 14.5 ఓవర్లలో 3 వికెట్లకు 167.

# మేం పందుల్లా తినేవాళ్లం: రవి శాస్త్రి



టీమిండియా మాజీ హెడ్ కోచ్, ప్రముఖ కామెంటేటర్ రవి శాస్త్రి ముక్కు సూటితనం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తనకు తోచిన మాటలను ఏ మాత్రం సంకోచించకుండా మాట్లాడుతూ ఉంటారు. ఎంత పెద్ద స్టార్ ఆటగాడి గురించైనా సరే.. తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా వెల్లడిస్తాడు. తాజాగా ఓ కార్యక్రమంలోనూ రవిశాస్త్రి ఈ తరహా వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా తాను క్రికెట్ ఆడే రోజుల్లో పందుల్లా తినేవాళ్లమని చెప్పి అందర్నీ నవ్వించాడు. టీమిండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ ప్రెసిడెంట్ సందీప్ పాటిల్ ఆటోబయోగ్రఫీ 'బీయండ్ బౌండరీస్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రవి శాస్త్రి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

ఈ కార్యక్రమంలో ఓ ప్యానలిస్ట్ పుస్తకంలో రాసిన ఓ సందర్భాన్ని ప్రశ్నించాడు. సందీప్ పాటిల్, రవిశాస్త్రి రూమ్ మేట్స్‌గా ఉన్నప్పుడు వారు ఆర్డర్ చేసిన ఫుడ్‌ను చూసి సర్వీస్ చేసే వ్యక్తి ఆశ్చర్యపోయాడని ఆపుస్తకంలో ఈ పేర్కొన్నారు. ఇది నిజమేనా? అని సదరు ప్యానెల్ మెంబర్ అడిగాడు. ఇందుకు రవి శాస్త్రి తనదైన శైలిలో బదులిచ్చాడు. ఈ తరం టెస్ట్ క్రికెటర్లు ఎంత సంపాదిస్తున్నారో అంత కంటే ఎక్కువే నేను, పాటిల్ ఆర్జించాం. అయితే ఏ రోజు కూడా మేం డబ్బులను ఇంటికి తీసుకువెళ్లే వాళ్లం కాదు. టెస్ట్ మ్యాచ్ ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లినప్పుడు మా నాన్న తరుచూ.. టెస్ట్ మ్యాచ్ డబ్బులు ఏమయ్యాయని అడిగేవాడు. నా దగ్గరు కొంచెం చిల్లర మాత్రమే ఉండేది. ఎందుకంటే మేం పందుల్లా తినేవాళ్లం. మా తిండిని చూసి సర్వీస్ బాయ్ ఆశ్చర్యాని గురైనందుకు నేనేమి ఆశ్చర్యపోలేదు.'అని రవిశాస్త్రి తెలిపాడు. ఆ వెంటనే సదరు ప్యానెలిస్ట్ తాగుడు గురించి ప్రశ్నించగా.. తనదైన శైలిలో బదులిచ్చాడు. 'అదేమి తక్కువ కాదు. యుక్త వయసులో మేం చాలా దాహంగా ఉండేవాళ్లం. 5.30కు మ్యాచ్ ముగిస్తే 6.30 నుంచి మా తాగుడు ప్రారంభమయ్యేది.'అని రవి శాస్త్రి చెప్పాడు. సందీప్ పాటిల్ మాట్లాడుతూ.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. 'భారత జట్టు గత పర్యటనలో అద్భుతమైన ప్రదర్శన కనబర్చింది. కానీ న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయం టీమిండియాకు మేల్కొలుపు వంటిది. గత కొన్నేళ్లుగా టీమిండియా నిలకడగా రాణిస్తోంది. కాబట్టి గత పర్యటన ఫలితాన్ని టీమిండియా పునరావృతం చేస్తుందనే నమ్మకం నాకుంది'అని సందీప్ పాటిల్ చెప్పుకొచ్చాడు. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియా గడ్డపై ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

# చరిత్ర సృష్టించిన పాకిస్థాన్

- 28 ఏళ్ల తర్వాత విజయం!



పాకిస్థాన్ క్రికెట్ టీమ్ చరిత్ర సృష్టించింది. 28 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత అడిలైడ్ వేదికగా వన్డే మ్యాచ్ గెలిచింది. ఆతిథ్య ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అడిలైడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 35 ఓవర్లలో 163 పరుగులకే కుప్పకూలింది. పాకిస్థాన్ స్టార్ పేసర్ హారీస్ రౌఫ్(5/29) ఐదు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించాడు. షాహిన్ షా అఫ్రిది(3/26) మూడు వికెట్లు తీయగా.. నసీమ్ షా, మహమ్మద్ హస్నైన్ తలో వికెట్ తీసారు. అనంతరం పాకిస్థాన్ 26.3 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 169 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. ఓపెనర్ సయిామ్ ఆయుబ్(71 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సలతో 82), అబ్దుల్లా షఫీక్(69 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలతో 64 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. ఐదు వికెట్లతో పాకిస్థాన్ విజయంలో కీలక పాత్ర పోషించిన హారిస్ రౌఫ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.

అడిలైడ్ వేదికగా పాకిస్థాన్ 28 ఏళ్ల క్రితం 1996లో విజయం సాధించింది. మళ్లీ ఇన్నాళ్లకు ఆ వేదికపై గెలుపొందింది. వరుస పరాజయాలతో సతమతమవుతున్న పాకిస్థాన్‌కు ఈ విజయం ఊరటనివ్వనుంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలవడంతో ఆదివారం పెర్త్ వేదికగా జరిగే ఆఖరి మ్యాచ్ డిసైడర్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు సిరీస్ వరించనుంది. మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. బ్యాటింగ్‌లో వైఫల్యమే కొంపముంచిందన్నాడు. పాక్ బౌలర్లు గొప్పగా బౌలింగ్ చేశారని, అయితే తాము కాస్త మెరుగైన స్కోరు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. అటాకింగ్ బౌలింగ్, ఫీల్డింగ్‌తో స్కోరును కాపాడుకోవడానికి ప్రయత్నించామని, కానీ అది జరగలేదని తెలిపాడు. ఇక మూడో వన్డే సారథ్య బాధ్యతలు జోష్ ఇంగ్లిస్‌కు అప్పగిస్తున్నానని, భారత్‌తో టెస్టు సిరీస్‌కు సన్నదమయ్యేందుకు చివరి మ్యాచ్‌కు దూరమవుతున్నానని చెప్పాడు. నవంబర్ 22 నుంచి మొదలయ్యే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం మెరుగైన ప్రాక్టీస్ చేస్తామని అన్నాడు.

# బ్యాటింగ్‌లో వైఫల్యమే తమ ఓటమికి కారణం



అడిలైడ్ వేదికగా శుక్రవారం ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. కంగారూల గడ్డపై ఏడేళ్ల తర్వాత తొలిసారి గెలుపు రుచి చూసింది. మరోవైపు ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఆల్‌రౌండ్ షోతో ఆసీస్‌ను చిత్తుగా ఓడించింది. తొలి వన్డేలో ఆస్ట్రేలియా నెగ్గిన సంగతి తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 35 ఓవర్లలో 163 పరుగులకే కుప్పకూలింది. స్టీవ్ స్మిత్ (35బీ 48 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. పాకిస్థాన్ బౌలర్లలో హారిష్ రవూఫ్ అయిదు వికెట్లు, షాహిన్ అఫ్రిది మూడు వికెట్లు పడగొట్టాడు. నసీమ్ షా ఒక్క వికెట్ తీశాడు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పాక్ క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఆసీస్‌ను తక్కువ స్కోరుకు కట్టడిచేసింది. అనంతరం ఛేదనకు దిగిన పాకిస్థాన్ 26.3 ఓవర్లలో ఒక్క వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది.

సయిమ్ అయుబ్ (82బీ 71 బంతుల్లో, 5 ఫోర్లు, 6 సిక్సర్లు), అబ్దుల్లా షఫికి (64 నాటౌట్‌బీ 69 బంతుల్లో, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధశతకాలతో సత్తాచాటారు. బాబర్ అజామ్ (15 నాటౌట్‌బీ 20 బంతుల్లో, 1 సిక్సర్) పరుగులు చేశాడు. ఆడమ్ జంపా ఆయుబ్‌ను ఔట్ చేశాడు. షఫికి నిలకడగా పరుగులు సాధించగా, అయుబ్ ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ముచ్చటైన బౌండరీలతో, కళ్లుచెదిరే సిక్సర్లతో అలరించాడు. మ్యాచ్ అనంతరం ఓటమిపై ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్పందించాడు. బ్యాటింగ్‌లో వైఫల్యమే తమ ఓటమికి కారణమని చెప్పాడు. పాక్ బౌలర్లు గొప్పగా బౌలింగ్ చేశారని, అయితే తాము కాస్త మెరుగైన స్కోరు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఎటాకింగ్ బౌలింగ్, ఫీల్డింగ్‌తో స్కోరును కాపాడుకోవడానికి ప్రయత్నించామని, కానీ అది జరగలేదని తెలిపాడు. ఇక మూడో వన్డే సారథి బాధ్యతలు జోష్ ఇంగ్లిస్‌కు అప్పగిస్తున్నానని, భారత్‌తో టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతామని కమిన్స్ పేర్కొన్నాడు. నవంబర్ 22 నుంచి మొదలయ్యే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం మెరుగైన ప్రాక్టీస్ చేస్తామని అన్నాడు.



# తండ్రి కాబోతున్న రాహుల్

టీమిండియా స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ తండ్రి కాబోతున్నాడు. ఈ విషయాన్ని రాహుల్‌తో పాటు అతని సతీమణి, బాలీవుడ్ హీరోయిన్ అతియా శెట్టి సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. వచ్చే ఏడాది తమకు బిడ్డ పుట్టబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం అతియా శెట్టి గర్భవతి అనే విషయాన్ని పరోక్షంగా వెల్లడించారు. 'మాకు త్వరలోనే అందమైన పాపాయి పుట్టబోతుంది '2025 అనే క్యాప్షన్ తోపాటు పక్కనే చిన్ని చిన్న పాదాలున్న ఎమోజీని పంచుకున్నారు. ఈ కామెంట్ బ్యాక్‌గ్రౌండ్‌లో రాహుల్-అతియా ఫోటోను జత చేశారు. బాలీవుడ్ యాక్టర్ సునీల్ శెట్టి కుమార్తె, నటి అతియా శెట్టిని కేఎల్ రాహుల్ గతేడాది ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. తల్లిదండ్రులు కాబోతున్న ఈ జంటకు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సినీ, క్రికెట్, రాజకీయ వర్గాలతో పాటు అభిమానులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. 2019 నుంచి ప్రేమించుకుంటున్న ఈ జోడీ.. గతేడాది పెద్దల సమక్ష్యంలో ఒక్కటయ్యారు. అయితే వారి ప్రేమ వ్యవహారాన్ని చాలా రోజుల పాటు సీక్రెట్‌గా ఉంచారు. కానీ ఈ ఇద్దరూ సోషల్ మీడియాలో ఒకరికొకరు ఫాలో అవ్వడం, కామెంట్ చేసుకోవడం, పార్టీలకు హాజరవ్వడంతో వీరి ప్రేమయాణాన్ని నెటిజన్లు పసిగట్టారు.

ఓ కామన్ ఫ్రెండ్ ద్వారా ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి పెళ్లి పీటలను ఎక్కించింది. ప్రస్తుతం కేఎల్ రాహుల్ పేలవ ఫామ్‌తో ఇబ్బందిపడుతున్నాడు. ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు దూరమైన రాహుల్.. టెస్ట్‌ల్లో కూడా తుది జట్టులో చోటు కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో అతన్ని అందరి కన్నా ముందు అక్కడికి పంపించగా.. భారత్ ఏ తరఫున విఫలమయ్యాడు. ఆస్ట్రేలియా-ఏతో జరుగుతున్న అనధికారిక టెస్ట్‌లో 4, 10 పరుగులతో తీవ్రంగా నిరాశపరిచాడు. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్ అతను ఔటైన విధానం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ వైఫల్యంతో రాహుల్‌ను ఓపెనర్‌గా ఆడించాలని భావించిన టీమిండియా మేనేజ్‌మెంట్ పునరాలోచనలో పడింది. రాహుల్ స్థానంలో యువ బ్యాటర్ ధ్రువ్ జురెల్‌కు బ్యాటర్‌గా అవకాశం ఇవ్వాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

# ఫియర్ లెస్ గేమ్‌ను టీమిండియా తరఫున కొనసాగిస్తున్నారు



నాలుగు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత్‌తో జరుగుతున్న తొలి టీ20లో సౌతాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. గత వారం రోజులుగా వర్షం పడిందని, మాయిశ్చర్ ఉండే అవకాశం ఉండటంతో బౌలింగ్ ఎంచుకున్నానని సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్ చూడటానికి బాగుంది. గత వారం రోజులుగా ఇక్కడ వర్షం పడుతోంది. వికెట్‌పై ఏమైనా మాయిశ్చర్ ఉంటే దాన్ని అడ్వాంటేజ్‌గా వాడుకోవాలనుకుంటున్నాం. అరంగేట్రం చేస్తున్న కుర్రాళ్లకు ఈ సిరీస్ మంచి అవకాశం. సొంతగడ్డపై ఆటను ఆస్వాదించేందుకు గొప్ప సమయం. మాది గట్టి పోటీనిచ్చే జట్టు. సానుకూల ఫలితాలను సాధించేందుకు కావాల్సిన చర్చలు జరిపాం.'అని ఎయిడెన్ మార్క్‌రమ్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోందని చెప్పాడు.

'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నాం. పిచ్ బాగుంది. ప్రాక్టీస్ వికెట్ కంటే మెరుగ్గా ఉంది. మేం భారీ లక్ష్యం నమోదు చేయడానికి ప్రయత్నిస్తాం. జట్టులోని కుర్రాళ్లు నా పనిని మరింత సులభతరం చేశారు. తమ ఫ్రాంచైజీల తరఫున ఆడిన ఫియర్ లెస్ గేమ్‌ను టీమిండియా తరఫున కూడా కొనసాగిస్తున్నారు.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. సీనియర్ ఆటగాళ్లకే ప్రాధాన్యత ఇవ్వడంతో జట్టులోకి కొత్తగా వచ్చిన కుర్రాళ్లకు అవకాశం దక్కలేదు. రమణ్‌దీప్ సింగ్, యశ్ దయాల్‌లకు తదుపరి మ్యాచ్‌ల్లో అవకాశం కల్పిస్తామని సూర్య స్పష్టం చేశాడు.

**తుది జట్లు:** సౌతాఫ్రికా: రియాన్ రికెల్టన్(కీపర్), ఎయిడెన్ మార్క్‌రమ్, ట్రిస్టన్ స్టబ్స్, హెన్రీచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, పాట్రిక్ క్రుగర్, మార్కో జాన్సెన్, అండిలే సిమెలేన్, గెరాల్డ్ కోయిట్జీ, కేశవ్ మహారాజ్, పీటర్

**భారత్:** అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, ఆవేశ్ ఖాన్.

# రుతురాజ్ 4 ఇన్నింగ్స్‌ల్లో 20 పరుగులు



ఆస్ట్రేలియా గడ్డపై భారత్-ఏ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దారుణంగా విఫలమయ్యాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ తీవ్రంగా నిరాశపరిచాడు. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 20 పరుగులు మాత్రమే చేసి బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ తర్వాత రుతురాజ్ గైక్వాడ్ రెడ్ బాల్ ఫార్మాట్‌పై ఫోకస్ పెట్టాడు. టీమిండియాలోకి వచ్చేందుకు తీవ్రంగా కష్టపడుతున్నాడు.

సీనియర్ ఆటగాళ్లు ఒక్కొక్కరుగా జట్టు నుంచి తప్పుకుంటున్న నేపథ్యంలో బీసీసీఐ యువ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలోనే స్పిన్నర్లను సమర్థవంతంగా ఆడే రుతురాజ్ గైక్వాడ్‌కు వరుసగా అవకాశాలు ఇస్తోంది.

**సీనియర్లకు బ్యాకప్‌గా..**

దులీప్ ట్రోఫీలో ఇండియా సీకి కెప్టెన్‌గా నియమించిన బీసీసీఐ.. ఇరానీ కప్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా సారథ్య బాధ్యతలు కట్టబెట్టింది. కెరీర్ చివరి దశలో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలిగితే వారి స్థానాల్లో రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశం దక్కుతుందని అంతా భావించారు. మిడిలార్డర్‌లో బాగా ఆడగలిగే సామర్థ్యం ఉన్న రుతురాజ్ గైక్వాడ్.. టీమిండియాలోని నాలుగో స్థానానికి సరిగ్గా సరిపోతాడనుకున్నారు. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా-ఏ సారథిగా అవకాశం ఇచ్చారు. ఈ సిరీస్‌లో సత్తా చాటితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి బ్యాకప్ ప్లేయర్‌గా రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశం దక్కేది. సీనియర్ ఆటగాళ్లు గాయపడితే తుది జట్టులోకి కూడా తీసుకునేవారు.

**బంగారం లాంటి అవకాశం..**

పేస్‌కు అనుకూలించే ఆసీస్ పిచ్‌లపై ఆటగాళ్లు గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 2020-21 పర్యటనలో చాలా మంది ఆటగాళ్లు గాయపడగా.. కుర్రాళ్లకు అవకాశం దక్కింది. అలానే రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా అవకాశం వచ్చేది. కానీ అతను నాలుగు ఇన్నింగ్స్‌ల్లో దారుణంగా విఫలమయ్యాడు. తొలి అనధికారిక టెస్ట్‌లో 0 ,5 పరుగులు చేసిన రుతురాజ్.. ప్రస్తుతం జరుగుతున్న రెండో అనధికారిక మ్యాచ్‌లో 4, 11 పరుగులకే వెనుదిరిగాడు.మరోవైపు సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్ వంటి కుర్రాళ్లు అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నారు.

# దక్షిణాఫ్రికాతో భారత్ మ్యాచ్‌కు వర్షం ఆటంకం?

స్వదేశంలో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయిన టీమిండియా మరో సిరీస్‌కు సిద్ధమైంది. దక్షిణాఫ్రికాలో దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20ల సిరీస్ ఆడనుంది. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాభవాన్ని చవిచూసిన రోహిత్ సేన తుదిజట్టులోని ఏ ఆటగాడు దక్షిణాఫ్రికా పర్యటనలో ఆడట్లేదు. సూర్యకుమార్ సారథ్యంలో యువ బృందం సఫారీలతో తలపడనుంది.

ఇక దక్షిణాఫ్రికాపై ఓవరాల్‌గా భారత్‌కు మెరుగైన రికార్డు ఉంది. ఇరు జట్లు ఇప్పటివరకు 27 మ్యాచ్‌లు ఆడగా టీమిండియా 15 మ్యాచ్‌ల్లో, సఫారీలు 11 పోరుల్లో గెలిచాయి. చివరిసారి టీ20 వరల్డ్ కప్‌లో భారత్- దక్షిణాఫ్రికా తలపడ్డాయి. ఆ తర్వాత ఇరు జట్లు పోటీపడటం ఇదే ప్రథమం. కాగా, ఈ సిరీస్‌ను ఆదాయం కోసం ఇటీవల షెడ్యూల్ చేశారు. దక్షిణాఫ్రికా బోర్డును ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కించడానికి ఏర్పాటు చేస్తున్నారు.

**పిచ్ ఎలా ఉంటుందంటే?...**

తొలి టీ20 దర్బన్ వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలో ఉండే మందకొడి పిచ్‌లలో ఇది ఒకటి. అయితే గత కొంత కాలంగా ఇది స్లో వికెట్‌గా కొనసాగట్లేదు. భారీ స్కోర్లకు డెన్‌గా మారింది. గత ఏడు మ్యాచ్‌ల్లో ఇక్కడ తొలి ఇన్నింగ్స్‌లో ఇక్కడ సగటు స్కోరు 184. అయితే ఈ మైదానంలో సౌతాఫ్రికాకు చేదు జ్ఞాపకాలు ఉన్నాయి. గతేడాది ఇదే వేదికగా ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ జరగ్గా దక్షిణాఫ్రికా వైట్‌వాష్‌కు గురైంది.

**మ్యాచ్‌కు వర్షం ఆటంకం...**

తొలి టీ20కి వరుణుడు ఆటంకం కలిగించేలా ఉన్నాడు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం 40 శాతం వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. 2023 డిసెంబర్‌లో దర్బన్ వేదికగానే భారత్ ఆడాల్సిన టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. వరుణుడు ధాటికి కనీసం టాస్ కూడా పడలేదు.

### తమిళ ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల

# ప్రజల ప్రేమను పొందాలి : ఎస్ఎస్ రాజమౌళి



స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ'. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్ తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'కంగువ' సినిమా ఈ నెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. కంగువ' ప్రీ రిలీజ్ ఈవెంట్ ను దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ – తెలుగు సినిమాను తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా మిగతా ప్రాంతాలకు తీసుకెళ్లాలని నాకు ఇన్స్పిరేషన్ కల్గించిన హీరో సూర్య. గజినీ టైమ్ లో సూర్య తన సినిమాలను తెలుగులో ప్రమోట్ చేసుకోవడం, తెలుగు ప్రేక్షకుల దగ్గరకు చేర్చడానికి చేసిన ప్రయత్నాన్ని కేస్ స్టడీగా నా ప్రొడ్యూసర్స్, హీరోలకు చెబుతుండేవాడిని. తెలుగు ప్రజల ప్రేమను సూర్య ఎలా పొందాడో, మనం కూడా తమిళ ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల ప్రజల ప్రేమను పొందాలని చెబుతుండేవాడిని. నేను పాన్ ఇండియా మూవీస్ చేసేందుకు స్ఫూర్తినిచ్చింది సూర్యనే. సూర్య నేను గతంలో ఓ సినిమా చేయాలనుకున్నాం. కుదరలేదు. సూర్య ఒక ఫంక్షన్ లో చెప్పాడు అతను నాతో సినిమా చేయడాన్ని మిస్ అయ్యానని, కానీ సూర్యతో సినిమా చేసే అవకాశం నేను మిస్ అయ్యాను. సూర్య నటన, ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్ నాకు చాలా ఇష్టం. సూర్య ఫిలింమేకర్స్ కంటే స్టోరీస్ ను సెలెక్ట్ చేసుకుని జర్నీ చేస్తున్నాడు. అతని డెసిషన్ ను గౌరవిస్తాను. ఒక సినిమాను గొప్ప లొకేషన్ కు వెళ్లి షూట్ చేయడం కష్టం. క్రూ అంతా అక్కడికి తీసుకెళ్లాలి. పెద్ద స్టూడియోలో షూటింగ్ చేయడం కూడా కష్టమే. కానీ కంగువ సినిమాను చాలా రేర్ లొకేషన్స్ లో సెట్స్ వేసి మరీ షూట్ చేశారు. మీరు పడిన కష్టం మేకింగ్ వీడియోలో తెలుస్తోంది. మీ టీమ్ కష్టమంతా సినిమా రిలీజ్ అయ్యాక విజయం రూపంలో ప్రతిఫలంగా దక్కుతుందని నమ్ముతున్నాను. కంగువ లాంటి సినిమాను థియేటర్స్ లోనే చూడాలి. అప్పుడే ఆ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ పొందుతారు. ఈనెల 14న కంగువను థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయండి అన్నారు.

# సాయిదుర్గతేజ్ చిత్రంలో శ్రీకాంత్



మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బ్రో బ్లాక్బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సాయిదుర్గతేజ్18 చేస్తున్నారు. డెబ్యుటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ను హై బడ్జెట్తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్ గా మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఈ మూవీలో పవర్ హౌస్ పెర్ఫార్మర్ శ్రీకాంత్ క్రూషియల్ రోల్ పోషిస్తున్నారు. ఇంటెన్స్ లుక్ లో ప్రెజంట్ చేసిన శ్రీకాంత్ ఇంట్రో పోస్టర్ క్యురియాసిటీ పెంచింది. ఇటివలే రిలీజ్ చేసిన ఇంట్రూడ్ ఇన్టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్ ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది.

# కేశవ చంద్ర రమావత్ రిలీజ్ డేట్ పోస్టర్




రాకింగ్ రాకేష్ కథానాయకుడిగా నటిస్తున్న మూవీ కేశవ చంద్ర రమావత్ (కెసిఆర్), గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీకి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. అన్నన్య కృష్ణన్ కథానాయికగా నటిస్తున్నారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించిన ఈ చిత్రం లంబాడీ వర్గానికి చెందిన యువకుడి రియల్ లైఫ్ నుంచి స్ఫూర్తి పొందింది. ఇటివలే రిలీజ్ అయిన ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా కేశవ చంద్ర రమావత్ మేకర్స్ మూవీ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. ఈనెల 22న సినిమా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ పోస్టర్ ని 'బలగం'తో సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కమెడియన్, దర్శకుడు వేణు లాంచ్ చేశారు. 'టీం వీరందరికీ ఆల్ ద బెస్ట్. ఇది మరో బలగం అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని చెప్పారు వేణు. 'సినిమాను తెలంగాణ ఆంధ్ర రిలీజ్ చేస్తున్నటువంటి డిస్ట్రిబ్యూటర్ శ్రీనివాస్ గౌడ్ గారికి (దీప ఆర్ట్స్) జోర్దార్ సుజాత రాకేష్ దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### మెగా సినిమాల కోసం చేతులు కలిపిన

# హోంబలే ఫిల్మ్స్, రెబల్ స్టార్



రెబల్ స్టార్ ప్రభాస్, హోంబలే ఫిల్మ్స్ మ్యాసీవ్ స్కేల్ లో రూపొందే మూడు మెగా సినిమాల కోసం చేతులు కలిపారు. ఈ హిస్టారికల్ కొలాబరేషన్ లో సలార్ పార్ట్ 2 తర్వాత, ఎడిషినల్ గా రెండు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు రానున్నాయి. ఇది ఇప్పటి వరకు ప్రభాస్, ప్రొడక్షన్ హౌస్ మధ్య జరిగిన లార్జెస్ట్ డీల్ సూచిస్తూ, కొత్త అధ్యాయానికి నాంది పలికింది.
హోంబాలే ఫిల్మ్స్ హై-క్యాలిబర్, బిగ్గెస్ట్ స్టార్స్ తో చేసే ప్రాజెక్ట్స్ లైనప్ ని కొనసాగుస్తోంది. ఈ ప్రతిష్టాత్మక సినిమాలు భారతీయ ప్రేక్షకులకు అద్భుతమైన మూవీస్ అందించాలనే హోంబాలే విజన్ పునరుద్ఘాటిస్తున్నాయి. హోంబలే ఫిల్మ్స్ అద్భుతమైన కంటెంట్ తో, కమర్షియల్ గా సక్సెస్ ఫుల్ చిత్రాలకు పేరుగాంచిన విజనరీ నిర్మాణ సంస్థగా ఎదిగింది. కేజీఎఫ్ చాప్టర్ 1, కేజీఎఫ్ చాప్టర్ 2, కాంతార, సలార్ 1 ప్రపంచవ్యాప్త విజయాలతో హోంబలే అద్భుతమైన లైనప్ను నిర్మించింది. ఇందులో ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతార 2, కేజీఎఫ్ చాప్టర్ 3 అలాగే ప్రభాస్తో కొత్త వెంచర్లు ఉన్నాయి. ఇండియన్ సినిమాస్ లో అత్యంత డిమాండ్ ఉన్న సూపర్ స్టార్లలో ఒకరైన ప్రభాస్, హోంబలే ల్యాండ్మార్క్ చిత్రం సలార్ 2తో పాటు రాజా సాబ్, స్పిరిట్, కల్కి 2, ఫౌజీతో ఎక్స్ ట్రార్డినరీ ప్రాజెక్టను తీసుకువస్తున్నారు. హోంబలేతో మల్టీ-ఫిల్మ్స్ డీల్ భారతదేశంలోని ప్రముఖ నిర్మాణ సంస్థతో అతని గొప్ప అనుబంధాన్ని సూచిస్తోంది, హోంబాలే బ్యానర్లో నాలుగు చిత్రాలను హెడ్లైన్గా ఉంచింది.


# అరకులో సంక్రాంతికి వస్తున్నాం



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, దిల్ రాజు, శిరీష్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'సంక్రాంతికి వస్తున్నాం' ఫైనల్ షెడ్యూల్ అరకులో ప్రారంభం విక్టరీ వెంకటేష్, బ్లాక్బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అద్భుతమైన హ్యాట్రిక్ కొలాబరేషన్ తర్వాత మోస్ట్ ఎవైటెడ్ సంక్రాంతికి వస్తున్నాం మూవీ చాలా క్యురియాసిటీని క్రియేట్ చేస్తోంది. ఈ డైనమిక్ కాంబినేషన్ ఇప్పటికే రెండు పెద్ద హిట్లను అందించింది. బ్లాక్బస్టర్లను అందించడంలో అనిల్ రావిపూడి ది స్పెషల్ రికార్డ్. అప్ కమింగ్ మూవీ ఫుల్ ఫ్లెడ్జ్ ఎంటర్టైనర్గా ఉంటుందని హామీ ఇవ్వడంతో పాటు, యూనిక్ ట్రైయాంగిలర్ క్రైమ్ నెరేటివ్ ని అందిస్తుంది. రీసెంట్ గా రిలీజైన 'సంక్రాంతికి వస్తున్నాం' టైటిల్ పోస్టర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.
ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ రోజు ఫైనల్ షెడ్యూల్ అరకులో ప్రారంభమైయింది. మేకర్స్ రిలీజ్ చేసి వీడియోలో స్కూల్ స్టూడెంట్స్ హీరో వెంకటేష్ గారికి సాదరంగా స్వాగతం పలకడం, ఆయన ఆప్యాయంగా పలకరించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు.'సంక్రాంతికి వస్తున్నాం' 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది.

### లల్లీ మధుమిత హతవిధి

# 'ది అఫెండర్' ఫస్ట్ లుక్



ఇషా క్రియేషన్స్ పతాకంపై లల్లీ మధుమిత నటించి నిర్మించిన చిత్రం హతవిధి. 'అఫెండర్' అన్నది ట్యాగ్ లైన్. యువ ప్రతిభాశాలి రాహుల్ జి గౌలికర్ దర్శకత్వంలో విభిన్న కథ-కథనాలతో తెరకెక్కిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. లల్లీ మధుమిత - హరినాథ్ షీరో-హీరోలుగా... సీనియర్ హీరోలు సుమన్, భానుచందర్, సీనియర్ హీరోయిన్ ఆమని, సమీర్, దేవీప్రసాద్ ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రం ప్రచారానికి శ్రీకారం చుడుతూ... ఫస్ట్ లుక్ రిలీజ్ వేడుక నిర్వహించారు!! లల్లీ మధుమిత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకలో ఇందులో నటించిన సుమన్, భానుచందర్, సమీర్, గూడ రామకృష్ణలతోపాటు... షీరో కమ్ ప్రొడ్యూసర్ లల్లీ మధుమిత, హీరో హరినాథ్, దర్శకుడు రాహుల్ జి గౌలికర్ పాలుపంచుకున్నారు!! ప్రముఖ దర్శకనిర్మాత - నటుడు- స్థిరాస్తి వ్యాపారవేత్త లయన్ సాయి వెంకట్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, తెలంగాణ బి.సి.కమీషన్ మాజీ చైర్మన్ వకులాభారణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని... హతవిధి ఫస్ట్ లుక్ పోస్టర్ ఆవిష్కరించారు. హతవిధి ఫస్ట్ లుక్ దర్శకుడు రాహుల్ ప్రతిభకు అద్దం పడుతూ అసాధారణంగా ఉందని, లల్లీ మధుమితకు హీరోయిన్గా మంచి పేరు, నిర్మాతగా రెట్టింపు లాభాలు రావాలని ఆకాంక్షించారు.



### కిరణ్ అబ్బవరం హార్డ్ వర్క్

# టాలెంట్కు దక్కిన ఫలితం

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం లెటెస్ట్ మూవీ క బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. దీపావళి విన్నర్ గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు డిక్లేర్ చేస్తున్నాయి. క సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్ గా నటించారు. దర్శకద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాను రూపొందించారు. క సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి సూపర్బ్ రెస్పాన్స్ తో క సినిమా దిగ్విజయంగా రెండో వారంలోకి అడుగుపెడుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర గ్రాండ్ సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – మా క సక్సెస్ మీట్ కు వచ్చి బ్లెస్ చేసిన పెద్దలందరికీ థ్యాంక్స్. మా మూవీకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు. నాపై ప్రేమ చూపిస్తున్న ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటాను. క రిలీజ్ కు ముందు నెగిటివ్ గా మాట్లాడిన వారు 99 పర్సెంట్ ఉండేవారు. పెద్ద సినిమాల మధ్య మీ సినిమా ఎందుకు అన్నారు. మంచి మూవీ అని చెప్పినా ఎవరూ నమ్మలేదు. కానీ మేము చెప్పిన విషయాన్ని ప్రేక్షకులే నిజం చేశారు. క టీమ్ అందరికీ మూవీ సక్సెస్ క్రెడిట్ ఇస్తాను. సక్సెస్ ఫెయిల్యూర్స్ నా ఒంటికి పట్టవేమో, అందుకే ఫెయిల్యూర్, సక్సెస్ కు ఒకేలా రియాక్ట్ అవుతున్నాను. నాకు సక్సెస్ కంటే నా జర్నీ ముఖ్యం. ఈ జర్నీనే సంతృప్తినిస్తోంది అన్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.